జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 10 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 155 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు

### ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల కనీస సగటు-బ్యాలన్స్ నిబంధనల్లో భారీ పెంపు చేస్తున్నట్లు-ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ

మిగతా1 2లో..

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

### ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్

ఢిల్లీ, ఆగస్టు 9(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..

## ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

అమెరికా ఆర్థికవేత్త కీలక వ్యాఖ్యలు

ఓపిక పట్టండి అంటూ భారత్‌కు సలహా



న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పేరుతో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. దానిపై సొంత దేశంలోనే ట్రంప్‌కు వ్యతిరేకత ఎదురవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు ట్రంప్ టారిఫ్ వార్‌ను ఖండిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్‌పై ట్రంప్ సుంకాల అంశంపై మాట్లాడారు. సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా

మిగతా 2 లో..

## ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న

# ట్రంప్, పుతిన్

### అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య కీలక సమావేశం

- ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై చర్చించే అవకాశం
- భేటీని స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- భారత్‌కు సుంకాల ఊరట లభించే అవకాశం




న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆగస్ట్ 15న అలస్కాలో ఈ భేటీ జరగనున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. గత కొంతకాలంగా ఉద్రిక్తంగా ఉన్న ఉక్రెయిన్ యుద్ధానికి ఈ సమావేశం ఒక ముగింపు పలుకుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి. గత మూడు రోజులుగా చోటుచేసుకున్న వేగవంతమైన పరిణామాల అనంతరం ఈ భేటీ ఖరారైంది. "ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న

మిగతా 2 లో..

## 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు9(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్ జాబితా నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించింది. 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు 2019 నుంచి ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో కూడా

మిగతా 12 లో..





## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం

# సుముఖత..!

### సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు

రూ. 80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి

సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ. 80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ

మిగతా 12 లో..

తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జిల్లాల కలెక్టర్లతో భట్టి సమీక్ష

ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం



హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు,

మిగతా 2 లో..

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

లిఖితపూర్వక రాహుల్ ఎందుకు ఇవ్వలేదు

ఎన్నికల సంఘంపై రాహుల్‌కు నమ్మకంలేదు

అలాంటప్పుడు పదవులకు రాజీనామా చేయండి

బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా



న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్‌ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు.

మిగతా 12 లో..

## ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

ఆలయాలు, చర్చికి, మసీదుకు ఎక్కడికైనా వెళదామా

కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

ఫోన్ ట్యాపింగ్‌లో తండ్రీకొడుకుల హస్తం

12 లో



## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం

మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల

మిగతా 12 లో..

## నేడు తెలంగాణకు

# అమిత్ షా

- నిజామాబాద్‌లో పర్యటించనున్న కేంద్ర హోంమంత్రి
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నేడు నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది.



అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు.

మిగతా 12 లో..

## పదవీకాలం ముగిసినందున

# జోక్యం చేసుకోలేం

### చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంలో కీలక పరిణామం

హైకోర్టు తీర్పునే సమర్థించిన సుప్రీంకోర్టు

ఆది శ్రీనివాస్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి పదిహేనేళ్లుగా కొనసాగుతున్న పౌరసత్వ వివాదానికి సుప్రీంకోర్టు శుక్రవారం ముగింపు పలికింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్

మిగతా 12 లో..



# సంపాదకీయం

## గాలికొదిలేసిన గిరిజన సంక్షేమం

గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచినీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు ఆవడం ఇప్పటికీ ఈచూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందించాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడంలేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, -టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది మరణిస్తున్నారు. ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లల్లో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజురోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీయువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి. గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీహక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు. హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే ప్రక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివశించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకర మని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ఇన హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యల కల్పన విద్యవిద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి.

## ఇండియా ఎవరి ముందూ తలవంచదు

### కేంద్రమంత్రి పీయూశ్ గోయల్

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం టారిఫ్స్ ట్రంప్ విధించగా, ఎవరి దగ్గర దిగుమతి చేసుకోవాలో అమెరికా నిర్దేశించలేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియా ఎవరి ముందు తలవంచదని తేల్చిచెప్పింది. ట్రంప్‌కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం పంపింది! ఈ మేరకు ఇటీవల జరిగిన బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్, ఇండియా ఎవరి ముందు తలవంచదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్య సమూహాలతో భారత్ భవిష్యత్తు సంబంధాలు చాలా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని తెలిపారు. ఏటా ఆరున్నర శాతం వృద్ధి చెందుతుందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది భారత్ ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగు దేశాల (యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో జరిగిన చర్చలను గుర్తుచేసుకుంటూ, భారత్‌ది నాలుగు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదేనని తెలిపారు. భారత్‌లో యువ శక్తి ఉందని అన్నారు. %జుఖీూా% దేశాలు భారత్ లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని కేంద్రమంత్రి వెల్లడించారు. దీని ద్వారా 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి %జుఖీూా% ఒప్పందం అమలులోకి రానుందని ప్రకటించారు. అక్కడ నుంచి నాలుగు దేశాల మధ్య వాణిజ్యం మరింత సులువుగా మారుతుందని తెలిపారు. దేశాల టారిఫ్స్, సాంక్షన్స్ కారణంగా వాణిజ్యంలో డీ గ్లోబలైజేషన్ అవుతోందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇండియా ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. భారత్ ఎవరి మందు తలవొంచదని స్పష్టం చేశారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయని తెలిపారు. సవాళ్ల సమయాల్లో భారత్ ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ఉన్నత నాయకుడి నేతృత్వంలోని దేశం నేడు బలంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

## రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం

### ఇరు దేశాల భూభాగాల మార్పిడి ఉంటుంది

### డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): మూడున్నరేళ్లు గడిచినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడలేదు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ట్రంప్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి కూడా ఉంటుందని చెప్పారు. తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ట్రంప్ స్పందిస్తూ... రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, కొన్ని భూభాగాలు మార్చుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే, ఏయే భూభాగాలు అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. వాస్తవానికి ఈనెల 15న అలస్కా వేదికగా పుతిన్ తో భేటీ కానున్నట్టు ట్రంప్ తొలుత ప్రకటించారు. అయితే, దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో, తొలుత పుతిన్ తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం.



# ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్

సమావేశం ఆగస్ట్ 15, శుక్రవారం నాడు అలస్కాలో జరుగుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. ఈ సమావేశం భారత్‌కు కూడా ఎంతో కీలకం కానుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాషింగ్టన్, భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల భవిష్యత్తు ఈ భేటీతో తేలే అవకాశం ఉంది. ఈ పరిణామాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా, రష్యా మధ్య కుదిరిన ఈ అవగాహనను అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ సమావేశం ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి, శాంతికి అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ అనేకసార్లు చెప్పినట్లుగా 'ఇది యుద్ధాల యుగం కాదు'" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశానికి ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ అంశంపై అమెరికాతో జరిగిన చర్చల వివరాలను ఆయన మోదీకి వివరించారు. భారత్-రష్యా మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం దృష్ట్యా, అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్‌తో జరిగిన సమావేశంలోని కీలక అంశాలను పుతిన్ పంచుకున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పుతిన్ అందించిన వివరాలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ, వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలన్నదే భారత్ స్థిరమైన వైఖరి అని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్, పుతిన్‌తో మాస్కోలో జరిపిన చర్చలే పునాది వేశాయి. ఈ చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్‌తో సానుకూల చర్చలు జరిగాయని, శాంతి నెలకొనేందుకు మంచి అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇరు దేశాల ప్రయోజనాల కోసం కొన్ని భూభాగాల మార్పిడి కూడా ఉండొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

## ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

అర్థరహితమని ఓ జాతీయ మీడియా సంస్థతో స్టీవ్ హాంకీ వ్యాఖ్యానించారు. తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిదని అప్పట్లో నెపోలియన్ చెప్పారని అన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచదేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోందని స్టీవ్ హాంకీ తెలిపారు. టారిఫ్‌లపై ట్రంప్ విధానాలు చాలా చెత్తగా ఉన్నాయని విమర్శించారు. సుంకాల అంటూ ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని ఆయన దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్, ట్రంప్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలని తెలిపారు. అమెరికన్ల వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని అంచనా వేశారు. దీనివల్ల అమెరికా ఆర్థికవ్యవస్థకే నష్టం చేకూరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంలో తొలుత 25 శాతం టారిఫ్స్ విధించారు. అవి ఇటీవల అమల్లోకి కూడా వచ్చాయి. అంతకుముందు రోజే సుంకాలను మరో 25 శాతం పెంచారు. దీంతో 50 శాతానికి చేరాయి. రెండో పెంచిన సుంకాలు మరికొద్ది రోజుల్లో అమల్లోకి రానున్నాయి. ఇవి కాకుండా భవిష్యత్తులో మరింతగా విధిస్తామని తెలిపారు. సుంకాల విషయం తేలేవరకు న్యూఢిల్లీతో వాణిజ్య చర్చలు కూడా జరపబోమని తేల్చిచెప్పారు. దీంతో రెండు దేశాల మధ్య విభేదాలు వచ్చాయి. ట్రంప్ సుంకాలను భారత్ తీవ్రంగా ఖండించింది. జాతీయ ప్రయోజనాలను



కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎవరికీ తలవంచమని తేల్చి చెప్పింది. "భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల నిర్ణయం పూర్తిగా అర్థరహితం ఎక్కడో విషయం ఏంటంటే.. "తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్ళకపోవడం మంచిదే"ననేది నెపోలియన్ చెప్పిన మాట. ఇప్పుడు ట్రంప్ తో ప్రపంచ దేశాలకు ఇదే వర్తిస్తుంది. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధం చేస్తున్న ట్రంప్ తనని తానే నాశనం చేసుకుని సమయం వస్తుందని అనిపిస్తుంది. భారతదేశ విషయానికి వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపికతో ఉంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను కదిలించకపోవడం మంచిది. ఎందుకంటే ట్రంప్ కట్టే టారిఫ్ పేక మేడ త్వరలోనే కుప్పకూలుతుంది" అని ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు.
ఇతర దేశాల దిగుమతులపై సుంకాలు అధికంగా పెంచుతున్న నేపథ్యంలో అమెరికాను తమ వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని హాంకీ అంచనా వేశారు. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధానాలు పరమ చెత్తగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాతో భారత్ వాణిజ్యం పెట్టుకుందని కారణంతో మన దేశంపై డోనాల్డ్ ట్రంప్ అధిక సంఖ్యలను విధించిన విషయం తెలిసిందే. ఇటీవలే 25 శాతం సుంకాలను విధించిన ట్రంప్ ఇప్పుడు మరో 25 శాతాన్ని అదనంగా టారిఫ్‌లు పెంచుతూ మొత్తంగా 50% విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ సుంకాల విషయం తేలే వరకు ఢిల్లీ తో అనగా మోడీ ప్రభుత్వంతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య విభేదాలు ఏర్పడినట్లు అయ్యింది. అయితే ఇప్పటికే ట్రంప్ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇది అన్యాయం, అసమంజసమైనదని పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తామంటూ స్పష్టం చేసింది.

## సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు

మార్పు మెట్రో, అర్బన్, సెమీ-అర్బన్, గ్రామీణ బ్రాంచ్‌ల ఖాతాదారులందరిపై ప్రభావం చూపనుంది. ఈ పెంపుతో దేశీయ బ్యాంకులలో అత్యధిక 'కనీస సగటు- బ్యాలన్స్' ఐసీఐసీఐ బ్యాంక్‌దే అవుతోంది. కొత్తగా సవరించిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల ఖాతాదారులు సగటు-న 50,000 కనీస నిల్వ ఉంచాలి. ఇది ఇంతకుముందు ఉన్న 10,000 నుంచి 50,000 కు పెరగడంతో.. ఐదు రెట్లు- పెరిగినట్టే. సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో కనీస బ్యాలెన్స్ 5,000 నుంచి 25,000కు పెరిగింది. అలాగే గ్రామీణ బ్రాంచ్‌లలో మాత్రం 2,500 నుంచి 10,000కు పెంచారు. ఇకపోతే, దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు సాధారణంగా 2,000 నుంచి 10,000 వరకు మాత్రమే ఉంచేలా నిబంధనలు అమలు చేస్తుంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మెట్రో, అర్బన్‌లో 10,000, సెమీ-అర్బన్‌లో 5,000, గ్రామీణ బ్రాంచ్‌లలో 2,500గా ఉంచింది. బ్యాంకులు తమ రోజువారీ కార్యకలాపాలు, పెట్టు-బడుల ఖర్చులను తీర్చుకునేందుకు మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను అమలు చేస్తాయి. ఈ పరిమితి కంటే తక్కువ నిల్వ ఉంచిన ఖాతాదారులపై జరిమానాలు కూడా వేస్తుంటాయి. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత సవరించిన ఫీజు చార్ట్ ప్రకారం జరిమానాలు విధించనుంది.

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని



ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు.
రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు9(ప్రజాజ్యోతి): జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది.

## భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): కనీవినీ ఎరగని వర్షం. ఈ మధ్యకాలంలో ఇలాంటి వర్షాన్ని మేము చూడలేదని ప్రజలు చెబుతున్నారు. దాదాపు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన వర్షం... ఆ తర్వాత తీవ్ర రూపం దాల్చింది. కేవలం రెండు గంటల్లో నగర వ్యాప్తంగా సగటున 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దీంతో ఉద్యోగాలు, ఇతరత్రా పనులపై బయటకు వెళ్లినవారికి మొన్నటి రాత్రి కాళ రాత్రి అనే చెప్పాలి. రోడ్డుపై ప్రయాణించిన వారికి పట్టపగలే చుక్కలు కనిపించాయి. గత రెండు మూడేళ్లలో ఈ రేంజ్ వర్షం పడలేదని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో క్లౌడ్ బరస్ట్ కావడంతో ఒక్కసారి వర్షం పడింది.
ఇక రాజధానిలో నాలాల కెపాసిటీ 2 సెంటీమీటర్ల వర్షం వరకు తట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఎక్స్ పాండ్ చేయలేదు. ఒక మొన్న గురువారం ఒక్కసారిగా అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లన్నీ నదులను తలపించాయి. ముఖ్యంగా అమీర్ పేట మెట్రో కింద బస్సులు మునిగిపోయేంత నీళ్లు చేరాయి. ఒక్క అమీర్ పేట మాత్రమే కాదు.. యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్, మలక్ పేట, కందికల్ గేట్, రాజన్నబావి, హైటెక్ సిటీ, ఛత్రినాక, అంబర్ పేట, గాంధీ నగర్, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఇక బయటకు వాహనాలపై వెళ్లిన టూ వీలర్స్ వాళ్లకు చుక్కలు కనిపించాయనే చెప్పాలి. చాలా మంది బండ్ల సైలెన్సర్ లోకి నీళ్లు చేరడంతో బండి ముందుకు పోలేని పరిస్థితులు నెలకున్నాయి. దీంతో కొంత మంది బండ్లను అక్కడే ఒదలేసి ఆటోలను, క్యాబ్ లను ఆశ్రయించి బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరారు. సాధారణ రోజుల్లో ఇంటికి చేరుకోవడానికి పట్టే సమయం కన్నా.. మూడు నాలుగు గంటలు సమయం ఎక్కువే పట్టింది. నిన్న కూడా హైదరాబాద్ లో సరూర్ నగర్ లోని విరాట్ నగర్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అటు సంతోష్ నగర్ లోని ఖలేందర్ నగర్ లో 6.3 సె.మీ వర్షపాతం నమోదు అయింది. ఎల్బీ నగర్, చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ, బేగం బజార్ ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల నుంచి 4.5 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. ఇక రాబోయే 4 రోజుల్లో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడబోతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురునున్నాయి. వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించింది. వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అటు కృష్ణ నగర్ వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మంత్రులు. యూసుఫ్ గూడా సర్కిల్ లోనీ కృష్ణా నగర్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి. భారీ వర్షం వచ్చినప్పుడు తమ ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని మంత్రుల దృష్టికి తీసుకొచ్చిన స్థానికులు. ఓ బాధితుడు మంత్రి వివేక్ కాళ్ళు పట్టుకుని తమను ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు. నాలాలు పునః నిర్మాణం ,అభివృద్ధి పనులు, డ్రైనేజీ లో సిల్ట్ తొలగింపు పనులు పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయని స్థానికులకు తెలిపారు మంత్రులు. పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్థానికులు సహకరించాలనీ కోరారు మంత్రులు.భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల వలన మూసీ నదికి వరద పోటెత్తుతుంది. మరోవైపు మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్ జంట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్ లో అంతకంతకు నీటి మట్టం పెరుగుతుంది. జలాశయాల్లో నీటిమట్టం పెరగడంతో అప్రమత్తమైన అధికారులు నిన్న నాలుగు గేట్లు ఒక ఫీట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఐదో గేట్ కూడా ఎత్తి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళ్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుంచి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ, కిస్మత్‌పూర్ బుద్వేల్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావొద్దని పోలీసులు సూచిస్తున్నారు.దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. చాలా యేళ్ల తర్వాత హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ కు చేరుకుంది. అటు మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అటు హిమాయత్ సాగర్, మూసీ, ట్యాంక్ బండ్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారీ వర్షాలు పడితే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు అనాల్సిందే.

## అటవీశాఖ అధికారులకు ఆదివాసీలకు మధ్య వాగ్వివాదం

### ఆదివాసీలపై కేసు నమోదు

**జన్నారం, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) :** కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం అటవీ డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ సోనాపూర్ తండా బీట్ లోని పాలగోరి అటవీ ప్రాంతంలో కంపార్ట్మెంట్ 249 లో గత కొంత కాలం గా సిర్పూర్ (యూ)కు చెందిన కొందరు గుడిసెలు వేయడం వాటిని తొలగించడం జరుగుతుంది.మళ్లీ కొందరు శుక్రవారం రోజున గుడిసెలు వేస్తున్నారని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే సమయంలో అటవీ శాఖ అధికారులకు, ఆదివాసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సిడం మోతీరాం నాయకత్వంలో గ్రామస్తులు అందరూ అటవీశాఖ సిబ్బంది పై కర్రలతో మరియు కారంపొడితో దాడి చేయగా ,అట్టి దాడులలో సెక్షన్ అధికారి రాజేందర్ మరియు బీట్ ఆఫీసర్ సంతోష్ లు గాయపడ్డారు.ఇంధనపెల్లి రేంజ్ అధికారి గడిపెల్లి శ్రీధర చారి ఫిర్యాదు చేయగా గ్రామస్తులని రెచ్చగొట్టిన సిడం మోతీరాం తో పాటు 35 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**జన్నారం, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొము రం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ వర్గాల సంప్రదా యాలు, సాం స్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,మామిడిపెల్లి ఇందయ్య, రాజన్న, ఆదివాసి నాయకులు డైరెక్టర్ పూసం సోనేరావు, సిడం కాలి, మండాడి నేనేశ్వర్, వసంత్ రావు, యస్వంత్ రావు, జంగు పటేల్,ధర్మ పటేల్, పెండోర్ రాజేశ్వర్, మెస్రం రాజకుమార్, నాగార్జున, పెండోర్ భారీకరావు వివిధ గ్రామ పటేల్ లు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



**జన్నారం, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) :** అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసి మెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా..కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది. శనివారం రాఖీ పౌర్ణమిని పురస్క రిం చుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామా లలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్కలు తమ్ముళ్లకు, చెల్లెల్లు అన్నయ్యలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఉదయం నుంచి మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు, మిఠాయిల దుకాణాలు కిటకిటలాడాయి.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ (ఐఎచ్ఆర్సి)


### తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు



**మంచిర్యాల, 9, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావును ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ (ఐఎచ్ఆర్సి) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని ఐహెచ్ఆర్సి, ఇంటర్నేష నల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా.వి.ఎల్.రాజు, హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం.12లో గల రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆగస్ట్ 8న అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి.ఎల్.రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలి" అన్నారు. అనంతరం తీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "తనపై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి.ఎల్. రాజుకు ధన్యవాదాలని, మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా.అంబేద్కర్ ఆలోచన లను విస్తృతంగా ప్రజల్లోకి చేర్చడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పసిడి కాంతి వర్ణంలో ప్రకృతి

- పచ్చని ప్రకృతి చిత్రం విచిత్రం
- కవుల వర్ణనకు సైతం అందని అద్భుత సహజ చిత్రం
- సూర్యాస్తమయ సమయములో సుందరదృశ్యం
- కాంతి వర్ణంలో కొంకన్న గుట్ట ఒకవైపు
- మరోవైపు పచ్చని పందిరిలా అల్లుకున్న పంటలు



**బోథ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ సమీపంలో తూర్పు దిక్కులో ఉన్న కొంకన్న గుట్ట శనివారం సాయంత్రం కనిపించిన అద్భుత దృశ్యం. సంధ్య వేళలో సూర్యస్తమయం సమీపిస్తున్న సమయంలో ప్రకృతి లోని గుట్ట భానుని కిరణాల తాకిడితో పసిడి వర్ణంలో దగదగల మెరుస్తూ ఒకవైపు మరోవైపు పందిరిలా పరుచుకున్న పచ్చని పంటలు. కొండ అందుకుంటుందా తగిలేలా మేఘావృత్తమైన ఆకాశం ఇంకోవైపు ఇంత గొప్ప అద్భుత దృశ్యాన్ని ప్రజా జ్యోతి తన కెమెరాలో క్లిక్ మనీ బంధించింది. ప్రకృతి మనకు అతి పెద్ద పాఠశాల జీవవైవిద్యానికి నిలయం ఎన్నో రకాల జీవరాసులకు అలాగే మానవులకు సైతం జీవితాన్ని జీవన ఉపాధిని కల్పిస్తున్నది. ఇంత అద్భుత మైన ఆ ప్రకృతి నుండి పాఠాలను నేర్చుకోవడంతో పాటుగా పరిరక్షణకు పాటుపడాలి. ప్రకృతి అంటేనే ఎన్నో వింతలు అందాలు విశేషాలకు నిలయం. ప్రకృతిని ప్రతి ఒక్కరూ ఆనందిస్తూ ఆలోచిస్తూ అనుభవిస్తూ పరిశోధించడానికి పరిపరి విధములుగా ఎన్నో పాఠాలకు నిలయం.ఇంత గొప్ప ప్రకృతిని నాశనం చేస్తున్న మానవుడు తిరిగి అదే ప్రకృతి ప్రకోపానికి తన వినాశనాన్ని కోరితెచ్చుకుంటున్న మనిషి. గొప్ప విజ్ఞత విశ్లేషణ శక్తి అంతకన్నా ఎక్కువ ఆలోచన ఉన్న జీవిగా మానవుడు ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడేటట్టు చేయాలి. ఇటువంటి సహజ సిద్ధ అద్భుత దృశ్యాలను వినులవిందుగా వీక్షిద్దాం. ఎన్నో పాఠాలను గుణపాఠాలను నేర్చుకుంటూ ముందుకు సాగుదాం. పరమాత్మునితో సమానంగా ప్రకృతిని ఆరాధిద్దాం. భవిష్యత్తు తరాలకు ఇటువంటి సహజ సిద్ధ సుందర దృశ్యాలను నాశనం కాకుండా భద్రంగా అప్పగిద్దాం.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

### ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ర్యాలీ







**తాండూర్ ఆగస్టు 09( ప్రజా జ్యోతి) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తాండూర్ మండలంలోని ఐబీలో చౌరస్తాలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, డోలు, సన్నాయి, తుడుం వాయిద్యాలతో ఐబీ నుంచి కిష్టంపెట వరకు భారీ ర్యాలీ నిర్వహించి సంప్రదాయ పద్ధతిలో ఆదివాసీ జెండా ఎగురవేశారు. ఆదివాసీలు అందరం ఏకధాటిగా ఉండి ఆదివాసీల సమస్యలపై పోరాడాలని ఆదివాసీ నాయకులు పిలుపుని చ్చారు. ఎటువంటి అవాంఛనుగా సంఘటనలు జరగకుండా ఎస్సై కిరణ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,ఆదివాసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మండిగ రవీందర్, తాండూర్ మండల అధ్యక్షులు కుర్సెంగ బాపు రావు, మండల ప్రధాన కార్యదర్శి యపాల సమ్మయ్య, కిష్టంపేట మాజీ సర్పంచి గడ్డం మణికుమార్, కొలవార్ సేవా సంఘం అధ్యక్షులు గోలిశెట్టి బాపు, కొలవార్ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్స రమేష్ తోటి సేవా సంఘం అధ్యక్షులు గౌడ మల్లేష్, నాయక్ పోడ్ సంఘం అధ్యక్షులు జైనిని బాపు తాండూర్ మండలం తుడుందెబ్బ నాయకులు ఊరడి మహేష్, బుర్స ప్రవీణ్, టేకం రాజయ్య, చింతపూరి హనుమంతు తదితరులు పాల్గొన్నారు..!

## ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 ప్రజా జ్యోతి :** ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కొమురం భీం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు 31వ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవి లతో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమురం భీం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ పూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని అన్నారు. ఆకాంక్షిత బ్లాక్ క్రింద ఎంపికైన జిల్లాలోని తిర్యాణి మండలం 2 సార్లు జాతీయస్థాయి అవార్డు పొందిందని, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయస్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందని అన్నారు. జీ. ఓ. నం. 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాలలో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, విద్యాభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గిరిజనుల పిల్లలకు గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. వైద్య అభివృద్ధి కోసం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి యువత విద్యాభివృద్ధి కోసం ముందుకు రావాలని, గిరిజనుల పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. కొమరం భీమ్ జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ ఆదివాసీలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కొమురం భీమ్ చౌక్ వద్ద భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, గుస్సాడీ నృత్యాలతో, డప్పు చప్పుళ్ళ మధ్య ఆదివాసి భవన్ కు చేరుకున్నారు. ఆదివాసి జండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు ఆదివాసీ గీతాలపై చేసిన నృత్యాలు అందరిని అలరించాయి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, గోండ్వానా మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అర్జు, జి..సి.డి.ఓ. శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఎ.సి.ఎం.ఓ. ఉద్ధవ్, జిల్లాలోని 9 ఆదివాసి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం సిపియం మంచిర్యాల జిల్లా కమిటీ ధర్నా

**మంచిర్యాల, 9, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచి ర్యాల జిల్లాల్లో బిసిలకు చెందిన పలు సంఘాలు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, నిరసనలు తదితర రూపాల్లో ఉద్యమాలు కొనసాగిస్తున్నాయి .తాజాగా సిపియం పార్టీ కూడా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కోసం ఛలో మంచిర్యాల కార్యక్రమాన్ని నేడు చేపట్టింది. జిల్లా కేంద్రంలోని డా "బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 10 తేదిన ధర్నాకు సిపియం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో చట్టం చేయాలని,




రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాలని, రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు బిసి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని, లేదంటే రాజీనామా చేయాలి. సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తూ నేడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపియం పార్టీ జిల్లా కమిటి పిలునిచ్చింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, యువత అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుక





**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 9 ఆగస్టు :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామంలో నాగోబా క్రీడా మైదానంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పటేల్ దేవారి మహజాన్ గ్రామ ప్రముఖులు యువతీ యువకులు పెద్దలు అక్క చెల్లెలు రాజకీయ నాయకులు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ఎంపీపీలు జెడ్పిటిసిలు పెద్ద మొత్తంలో హాజరై ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయడానికి పూర్తిగా సహకరించారు వారు మాట్లాడుతూ. జీవనశైలి చాలా వి భిన్నంగా ఉంటుంది వారు ప్రకృతిని దైవంక భావించి సూర్యచంద్రులను పూజించడం ప్రకృతిని పూజించడం పంచభూతాలను పూజించడం నాగరికతకు దూరంగా ఉండటం అడవినే నమ్ముకొని అడవి ఒక ఇల్లుగా భావించి మన జీవనం కొనసాగిస్తారు అది నేటి యుగంలో కుడా చాలా రకరకాల మైన టెక్నాలజీ అభివృద్ధి చెందింది దాన్ని దృష్టిలో ఉంచుకొని మనం కూడా ముందుకు రావాల్సిందిగా కోరడం జరిగింది. నిప్పును కనుగొన్నారు మన ఆదివాసులే బండ రాళ్లతో ఆయుధం తయారుచేసినరు సైంటిస్టులైనారు కానీ మనవాళ్లు ఇప్పుడు ఎవరు కూడా సైంటిస్టులు లేరు చెట్ల పొదలలతో రసాయనాలతో మందులు తయారు చేసి రోగములను పారదోలుతున్నారు మనవాళ్లే మందులు కనుగొన్నారు కానీ ఇప్పుడు మనవారు ఎవరు కూడా డాక్టర్లు లేరు కట్టెలతో పడవలను చేసి వాగులు వంకలు దగ్గర సరస్సు ప్రయాణం చేశారు. కానీ మన దగ్గర ఒక్కరు కూడా ఇంజనీరింగ్ లేరు దీని అంతటికి కారణం చదువు నేటి యువత చదువుపై ఎక్కువగా శ్రద్ధ పెట్టి పై చదువులు చదివి డాక్టర్లు ఇంజనీరింగ్ పెద్ద పెద్ద ఉద్యోగాలు మన సమాజంలో వచ్చినప్పుడు బాగుపడతాము అంతవరకు ఎంత చెప్పినా మనం ఇలాగే ఉంటాము మన సంస్కృతి సంప్రదాయం తో పాటు దానిని కాపాడుతూ విద్యపై ఎక్కువ దృష్టి సవరించి ఉన్నత విద్యను అభ్యాసించి పెద్ద పెద్ద కొలువులను తీసుకువచ్చే మన సమాజంతో పాటు అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈరోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఊరు పటేల్ దేవారి మహాజన్ గ్రామ పెద్దలు మరియు మాజీ వార్డ్ మెంబర్ సర్పంచులు ఎంపిటిసి లు జెడ్పిటిసిలు మీ గ్రామంలో ఉన్న విద్యార్థులను పాఠశాలలో ఉండేటట్టు చూడడం పాఠశాల పని దినంలో ఊరిలో ఉండకుండా తిరగకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు కోరారు.

ఆదివాసి దినోత్సవ సందర్భంగా చెప్పడం జరిగింది మరి మరి తల్లిదండ్రులకు కూడా విద్య యొక్క పరిమాణాలు లాభాలు విద్య వల్ల ఏమవుతారు విద్య లేని వాళ్ళు ఎలా ఉంటారు వారి మధ్య తేడాలు కూడా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. చెప్పిన తూచా తప్పకుండా పాటిస్తారని వచ్చే ఆదివాసీ దినోత్సవం లో అనేకమంది మన సంప్రదాయం ప్రకారం పాల్గొనాలని అన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం





**ఖానాపూర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఖానాపూర్ పట్టణంలోని జగన్నాథరావు చౌరస్తాతో పాటు కొమురం భీమ్ చౌరస్తాలలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నాయకులు అంకుష్ రావు, మడవి లింగు, ఆత్రం రాజేశ్వర్, ఆత్రం భీమ్రావు, సీడం మారుతి, అశోక్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. హక్కుల సాధన కోసం ఆదివాసి తెగలన్నీ ఐక్యంగా ముందుకు సాగి పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని పలువురు ఆదివాసి నాయకులు కోరారు.

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ రాఖీలు కట్టిన అక్క చెల్లెలు



**నార్నూర్ ఆగస్టు 09(ప్రజా జ్యోతి) :** రాఖీ పండుగ సందర్భంగా నార్నూర్ మండలంలోని స్వగ్రామం భీంపూర్ లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ తొడబుట్టిన అక్క చెల్లెలు కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అందరూ రాఖీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## కుల మతాలకు అతీతంగా ముస్లిం సోదరునికి రాఖీ కట్టిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి అరుణ



**ఖానాపూర్ ఆగస్టు 9(ప్రజా జ్యోతి) :** కుల మతాలకు తేడా లేదంటూ రాఖీ పౌర్ణమి రక్షాబం ధన్ సందర్భంగా ఖానాపూర్ పట్టణానికి చెందిన పబ్లిక్ ప్రాసి క్యూటర్ అరుణ తన వ్యక్తిగత డ్రైవర్ ముస్లిం సోదరుడు అంజాద్ కు రాఖీ కట్టి మత సామరస్యాన్ని నిలువుటద్దంలా నిలిచారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నివాసి, భైంసా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఒకే మతంలో కుల ప్రస్తావనను తమ సామాజిక వర్గం అంటే తమ సామాజిక వర్గం అనే కాలంలో ఏకంగా మతాలకు కూడా ఎలాంటి విభేదాలు లేవని మనుషులంతా ఒక్కటేనని పవిత్ర న్యాయస్థానంలో పనిచేస్తున్న అరుణ హైందవ హైందవ సాంప్రదాయాల్లో ముఖ్యమైన రాఖి పండగ సందర్భంగా నిరూపించడం పట్ల పలువురు లౌకికవాదులు సంతోషం వ్యక్తం చేశారు ఈమె ఆదర్శాన్ని పలువురు పాటించి కులాలకు మతాలకు తేడా లేకుండా మెలగాలని పలువురు వ్యాఖ్యానించారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న గజానంద్ నాయక్



**నార్నూర్ ఆగస్టు 09(ప్రజాజ్యోతి) :** మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ రాథోడ్ బాబూలాల్ ఉపాధ్యాయుడుకార్యక్రమం స్వగృహంలో జరిగింది. కార్యక్రమంలో జసర్పంచులసంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జమాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డీ నాయక్,డి.ఎస్.పి రఘునాథ్ చౌహాన్, బిజెపి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబ పుష్కర్,ఫోక్స్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ దిగంబర్ ఆడే, ప్రకాష్ నారాయణ, మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు, రాజు నాయక్, మెస్రం శేఖర్, శేష రావు, శివాజీ పటేల్, బాలాజీ కైలాష్ జాదవ్, లింగు ప్రేమ్ సింగ్, బంధువులు పాల్గొన్నారు.

## బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపులు




**మంచిర్యాలరూరల్ ఆగష్టు 09(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరంలోని బస్టాండ్ లో " రాఖీ పౌర్ణమి " సందర్భంగా ప్రజలు వివిధ ప్రాంతాలకు ప్రయాణించడానికి క్యూ కట్టారు. రాఖీ పౌర్ణమి సోదర, సోదరీమణులు అనుబంధానికి నిలువెత్తు రూపంగా నిలుస్తుంది. ప్రయాణికులు వారి బంధుమిత్రుల గృహాలను చేరుకోవడానికి బస్సు ప్రయాణం వీలుగా ఉండడం వలన ఆర్టీసీని ఆశ్రయిస్తున్నారు.అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచిర్యాల బస్టాండ్ ప్రారంభించారు. కాలానుగుణంగా జనాభా పెరగడంతో బస్సులో ప్రయాణించడానికి వచ్చే ప్రయాణికులకు బస్టాండ్ ప్రాంగణం ప్రయాణికులు వేచి చూడడానికి అనుగుణంగా ప్రభుత్వాలు రూపు రేఖలు మార్చకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళల్లో ప్రజలు వారి సొంత గ్రామాలకు పయనమవుతుంటారు.ముఖ్యంగా మన ప్రాంతం జిల్లాగా రూపుదిద్దుకున్న క్రమంలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పండుగలు జరుపుకోవడానికి వెళుతుంటారు. ఉగాది,రాఖీ పౌర్ణమి, దసరా, దీపావళి పండుగ వేళల్లో ఎక్కువగా బస్టాండ్ లో రద్దీ వాతావరణం నెలకొని ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సులు చాలకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం సైతం పండగవేళలు సాకుగా చెబుతు స్పెషల్ బస్సుల పేరుట ఒక్కో ప్రయాణికుడు దగ్గర 100 నుండి 150 వరకు అత్యధికంగా వసూలు చేస్తున్నారు. ప్రయాణికుల జేబులకి ఆర్టీసీ యాజమా న్యం ఈ విధంగా చిల్లులు పెట్టడం హేయమైన చర్య. ప్రభుత్వం సామాన్య ప్రజల దగ్గర ఆర్టీసీ యాజమాన్యం స్పెషల్ బస్సుల పేరుట నిలువు దోపిడీ చేయడాన్ని నిలువరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# పేద విద్యార్థికి అండగా నిలిచిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం

**– బీటెక్ విద్యార్థికి ల్యాప్టాప్ అందజేత**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 09:** పేద విద్యార్థికి అండగా నిలిచిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం లాప్టాప్ అందజేత జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి గ్రామానికి చెందిన ఎం.కిరణ్ కుమార్ తండ్రి ఏం.ఎలీషా కిరణ్ కుమార్ పేద విద్యార్థి ఈ విద్యార్థి 1,నుండి 10 వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఉండవల్లిలో చదివాడు,ఇంటర్ గురుకుల కాలేజ్ మదనాపురంలో చదివాడు. ప్రస్తుతం బీటెక్ సి.ఇ.సి కోర్స్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ నందు ఫ్రీ సీట్ ద్వారా చదువుతున్నాడు. పేదరికంలో ఉన్నాకూడా ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం అతను బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్నాడు. అయితే కిరణ్ లాప్టాప్ కావాలని తల్లిదండ్రులను అడగడంతో లాప్టాప్ కొనలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులు అట్టి విషయం సోషల్ రెస్పాన్సిబిలిటీ టీంకు తెలియడంతో కిరణ్ తల్లిదండ్రులకు ఒక లాప్టాప్ ను సోషల్ రెస్పాన్సిబులిటీ టీం వారి తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు,సంజయ్ బెంజమిన్,రాముడు, నరసింహులు,నాగేష్ పాల్గొన్నారు.

# నేడు రంగనాయక స్వామి ఆలయ ముఖద్వార ప్రారంభం



**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో వెంకటాయపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో శ్రీ రంగనాయక స్వామి ఆలయ ముఖద్వారం ఆదివారం ఉదయం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని రఘుపతిసాగర్ శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆలయ ముఖద్వారాన్ని రఘుపతి సాగర్ తల్లి దండ్రుల పేరుమీద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పదవ బెటాలియంలో పాత సామాన్ల బహిరంగ వేలం పాట

**– ఏసీలు, బ్యాటరీలు, ప్రింటర్లు, ఇతర ఇనుప సామాగ్రిలు**
**– 12 -8-2025 నాడు ఉదయం 10: 30 నిలకు**







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 09:)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియంలో పోలీస్ వారిచే ఉపయోగించబడిన పాత వస్తువులు సామాన్లు ప్రస్తుతం నిరుపయోగముగా ఉన్నాయి.ఈ వస్తువులను టెన్త్ బెటాలిన్ టిజీఎస్పి బీచుపల్లి నందు ప్రింటర్లు,ఏసీలు, బ్యాటరిలు ఇతర ఇనుప సమగ్రీలు బహిరంగ వేలం పాట వేయబడును కావున ఆసక్తి గలవారు 12-08-2025 ఉదయం 10.30 గంటలకు పాల్గొనవలసిందిగా తెలుపడం జరిగింది. సంప్రదించవలసిన నెంబర్లు 1)టీ.వి,ధర్మారావు ఆర్ఐ 8712596475 2) జి,నిరంజన్ రెడ్డి ఆర్ఎస్ఐ 8712572418.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి,ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** జీవీకే ఈఎంఆర్ఐ ఊర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది మారుతీ, లక్ష్మణ పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దండ( ప్రజా జ్యోతి) ఆగస్టు 9** వెల్దండ మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాలలో కి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని,రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిల గెలుపు కొరకు, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, యువజన సంఘాల అనుబంధ సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, బచ్చు రామకృష్ణ, సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ కుమార్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, %ఎం% రషీద్, కొయ్యల పుల్లయ్య, అంజయ్య, రమేష్, చంద్రశేఖర్ బాణావతి శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్, కిష్టాలు, మహేష్, జంగిలి కొండలు ,రేవెల్లి రాజు, మారేపల్లి శ్రీను, రాణి, దాసరి మహేష్, సమీర్, రమేష్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధమే రక్షాబంధన్

**– రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**



**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజాజ్యోతి** అన్నాచెల్లెళ్ల అక్కదమ్ముల యొక్క ఆప్యాయత అనురాగాలకి చిన్నహం రాఖీ పండుగ అని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారము రాఖీ పండగ సందర్భంగా ఆల సోదరి గీత అక్కలు చెల్లెల్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ అంటే రెండు గొప్ప బంధాల మధ్య వారధి. అలాంటి గొప్ప బంధాలకి ఆ బంధుత్వాలకి నా సోదరీ సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో కుటుంబ సభ్యులు అందరూ కూడా పాల్గొన్నారు.



# గద్వాల పట్టణ పద్మశాలీలు ఘనంగా జరుపుకున్న జంధ్యాల పౌర్ణమి



**గద్వాల ఆగస్టు 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రావణ శుద్ధ పౌర్ణమిని నూలు పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమిగా పిలువగా కొన్నిచోట్ల రాఖీ పౌర్ణమి పిలవబడుతుంది. జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో జంధ్యాల పౌర్ణమి శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో జరుపుకున్నారు.ఉదయం6గంటల నుండి శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో మాకం బీచ్ పల్లి,అక్కల కుమార్,నామాల శ్రీకాంత్, అక్కల విశ్వనాథం దంపతులు మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం, గణపతి పూజ, హెూమములు నిర్వహించారు. ఈ కార్యక్రమం పద్మశాలి పట్టణ సేవా సంఘం, పట్టణ యువజన సంఘం ఆధ్వర్యంలో జరుపుచున్నామని పట్టణ అధ్యక్షుడు నామల శ్రీకాంత్,అక్కల కుమార్ అన్నారు. జంధ్యాల పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలు ప్రతి ఒక్కరూ ఇంటి ఆడపడుచులను మెట్టినింటి నుండి పుట్టింటికి ఆహ్వానిస్తారు. ఆప్యాయంగా ప్రేమానురాగంతో అన్నాతమ్ములకు అక్కా చెల్లెళ్ళు రక్షాబంధన్, రాఖీ కట్టి వారి కుటుంబాలు చల్లంగా ఉండాలని దీవిస్తారు. జంధ్యాల పౌర్ణమిని, నూలుపౌర్ణమిగా దక్షిణాయనంలో శ్రావణపూర్ణిమనాడు సూర్యధ్యానం చేస్తారు.వేదవిద్యలను ఆరంభిస్తారు. శ్రావణ పూర్ణిమనాడు ద్విజులే కాక ఆలయాల్లోని దేవతామూర్తులు కూడా నూతన యజ్ఞోపవీత ధారణ చేస్తారు.దేవతల అలంకారంలో యజ్ఞోపవీతం కూడా ఒకటి.శ్రావణ పూర్ణిమ నాడు ఆలయాలలో పవిత్రారోపణం చేస్తారు.తొమ్మిది పోగులతో చేసిన నూలు దారాన్ని నవసూత్రం అంటారు.దేవతామూర్తికి మోకాళ్ల పర్యంతం ఇరవైనాలుగుసార్లు వేస్తే అది ఉత్తమ పవిత్రమవుతుంది.ఈ నవసూత్ర యజ్ఞోపవీతాన్ని ఆలయాలలో దేవతామూర్తులకు ధరింపచేస్తారు.అలాగే ద్విజులు ఆనాడు నూతన యజ్ఞోపవీతధారణ చేస్తారు.యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేః యత్సహజం పురస్తాత్ ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః యజ్ఞోపవీతంలోని గ్రంథిని బ్రహ్మముడి అంటారు.ఆ ముడిచివర గాయత్రి ఉంటుంది. జంధ్యం బ్రహ్మతేజస్సు, వర్చస్సు, ఆయుష్షు, యశస్సు అనుగ్రహిస్తుంది. శ్రావణ పూర్ణిమ రోజునే కాకుండా అశౌచ సందర్భాలలో కూడా నూతన యజ్ఞోపవీతం ధరించాలి. జీర్ణమైన యజ్ఞోపవీతాన్ని ఎక్కువ కాలం ధరించకూడదు. కొత్త జంధ్యం వేసుకున్న తరువాత పాతజంధ్యంతో కలిపి పట్టుకుని గాయత్రీ మంత్రాన్ని జపించాలి. తద్వారా నూతన యజ్ఞోపవీతం శక్తివంతం అవుతుంది. ఆ తరువాత పాత జంధ్యాన్ని తులసి కోటలో కానీ, ఇంటిపైకప్పుపై కానీ ఎవరూ తొక్కని చోట పారవేయాలి. శ్రావణ పౌర్ణమినాడు జంధ్యం మార్చుకుని యధాశక్తి గాయత్రీ మంత్ర జపం చేయాలి.

# ఆర్టీసీ సంస్థ పెంచిన బస్సు ఛార్జీలను వెంటనే తగ్గించాలి

**– బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్**
**– ఛార్జీల పెంపును నిరసిస్తూ కల్వకుర్తి బస్టాండులో బీజేపీ నాయకుల నిరసన**



**కల్వకుర్తి, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ సంస్థ బస్సు టికెట్ పై పెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ సంస్థ బస్సు టికెట్ పై 30% శాతం అదనంగా ఛార్జీలు పెంచడానికి నిరసిస్తూ శనివారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ముఖ ద్వారం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ బస్సు టికెట్ పై పెంచిన ఛార్జీలతో సామాన్య ప్రజలపై పేను భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాఖీ పండుగ సందర్భంగా కల్వకుర్తి పట్టణం నుంచి హైదరాబాద్ నగరానికి వెళ్తున్న ప్రయాణికుల వద్ద ప్రస్తుత బస్సు ఛార్జీపై 50/- రూపాయలు అదనంగా వసూలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ సంస్థ పెంచిన బస్సు ఛార్జీలను తక్షణమే తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,బీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పాలకుర్ల రవిగౌడ్,జిల్లా నాయకులు శేఖర్ రెడ్డి,బోడ నర్సింహ, వివేకానంద, దయాకర్,బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, శ్రీకాంత్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# యువతని ప్రోత్సహించడంలో యువజన కాంగ్రెస్ ది కీలక పాత్ర

**– యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిస బాలరాజ్**
**– యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**కల్వకుర్తి, ఆగస్ట్ 9 (ప్రజా జ్యోతి):** యువతని ప్రోత్సహించడంలో యువజన కాంగ్రెస్ ది కీలక పాత్ర అని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిస బాలరాజ్ అన్నారు. శనివారంకల్వకుర్తి మండల కేంద్రంలో ఇందిరా నగర్ కమాన్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్ రాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ ఒక మంచి వేదిక అని అన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం,పట్టణంలో మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అండతో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిల గెలుపు కొరకు మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని, మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి , కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, నాన్ని యాదవ్, అనిల్ గౌడ్ ,విజయ భాస్కర్, రవి,సైదులు , ఆరిఫ్,పాండు రంగా రెడ్డి, ఆంజనేయులు,దున్న భాస్కర్,బండి సుదర్శన్, వెంకటేష్, మాలిక్, ప్రేమ్ కుమార్,వెంకట్ రెడ్డి, మధు కాంత్ , జంగయ్య తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్యం రావడంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర


**– కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవ వేడుకలు**
**– డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 9:** దేశానికి స్వాతంత్ర్య సిద్ధించడంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర పోషించిందని డీసీసీ అధ్యక్షుడు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నాడు క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం కీలక దశకు చేరినప్పుడూ మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుమేరకు యావత్ దేశంలోని ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశాభివృద్ధిలో మొదటి ప్రధానమంత్రి జవవర్ లాల్ నెహ్రూ ఆనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికి దేశం చేరిందంటే ఆ రోజు నెహ్రూ చేసిన గొప్ప పనులేనని ఆయన తెలిపారు. కానీ బిజెపి నాయకులు నెహ్రూ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ నాయకులు వినోద్ కుమార్. ఎన్ పి.వెంకటేశ్. చంద్రకుమార్ గౌడ్ అన్వర్ పాష. సీజె బెనహర్. అరవింద్ రెడ్డి సిరాజ్ ఖాద్రీ. సాయిబాబా అజ్మాత్ ఆలీ ఆవేజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ జితేందర్

**– స్వంత ఖర్చులతో అనాధ శవానికి అంత్యక్రియలు – అభినదించిన ఎస్ఐ శ్రీనివాస్**



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 09 ప్రజా జ్యోతి** ఖాకీ డ్రస్ అనగానే కర్కశత్వం, కాఠిన్యం అనుకునే వారు అధికంగా ఉన్నారు.కాని కొంతమంది ఖాకి లలో కరుణ, దయ, మానవత్వం దాగిఉందని నిరూపిస్తున్నారు. ఇదే కోవలో నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం వట్టెం గ్రామ శివారులో లభించిన ఒక అనాథ శవానికి పోలీస్ కానిస్టేబుల్ జితేందర్ తన స్వంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించి పోలీస్ అనే పదానికి కొత్త అర్థాన్ని జోడించారు.వివరాల్లోకి వెళ్తే బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామ శివారులో శుక్రవారం గుర్తు తెలియని ఓ మగ మనిషి శవం కేఎల్ఐ కాలువలో కొట్టుకుపోతుండగా స్థానిక గ్రామస్తులు గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తక్షణం స్పందించి మృతదేహాన్ని బయటికి తీసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోస్ట్ మార్టం నిర్వహించారు. కాని మృతదేహానికి సంభందించిన వారు ఎవ్వరు పోలీస్ స్టేషన్ కు రాకపోవడంతో అనాథగా శవాన్ని బిజినపల్లి ఎస్ఐ శ్రీనివాస్ ఆదేశాలతో కానిస్టేబుల్ జితేందర్ అంత్యక్రియల బాధ్యతలు తనపై వేసుకుని తన స్వంత డబ్బులు రూ.6వేలు ఖర్చు చేసి అనాధ శవానికి సంప్రదాయం ప్రకారం అంతక్రియలు జరిపించడంతో ఎస్సై శ్రీనివాస్ పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కానిస్టేబుల్ జితేందర్‌ను అభినందించారు.


# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 09:** జోగులాంబ గద్వాల జిల్లాలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామ గ్రామాన వాడవాడలో రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ జరుపుకుంటారు సోదరి సోదరుని క్షేమం కోరుతూ సోదరుడు సోదరికి ఎల్లవేళలా రక్షణగా నిలుస్తాడు ఈ ప్రేమను బంధానికి చిహ్నమేరాఖీ పండుగ జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే ఈ పండుగ ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి అన్న, తమ్ముడులకు రాఖీ కట్టి వెళుతుంటారు. వీరందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అక్కా చెల్లెళ్లకు, ఆడపడుచులకు, మహిళలు రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. గ్రామాలలో రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా సి, రామన్ గౌడు కుటుంబ సభ్యులు జరుపుకోవడం జరిగింది.

# ఇదేమి రహదారి బాబోయ్..

**అండర్ పాస్ బ్రిడ్జి కింద నిలిచిన వర్షం**



**దేవరకద్ర ఆగస్టు 9 ప్రజాజ్యోతి** ఇదేమి రహదారి బాబోయ్ అంటూ ప్రజలు వాహనదారులు అంటున్నారు. మండల పరిధిలోని డోకుర్ గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అండర్ పాస్ బ్రిడ్జి కింద గత రెండు రోజులతో కురిసిన వర్షాలకు వర్షం నీది మొత్తం నిండిపోయినది. రాకపోగాలకు ఇబ్బందిగా ఉన్నదని వాహనదారులు ప్రజలు అంటున్నారు. అండర్ పాస్ బ్రిడ్జి కింద నీటిని తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు వాహనదారులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉన్నదని రాత్రి సమయంలో పాములు విపరీతంగా తిరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అండర్ పాస్ కింద నిలిచిపోయిన నీటిని తొలగించి వాహన దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా రక్షాబంధన్



**రాయపర్తి ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి స్వామి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానము నుండి దేవాలయమునకు వచ్చిన రాఖీలను భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జనా సుఖినోభవంతు అని భక్తులందరూ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారి ఆలయంలో భక్తులు ఒకరికొకరు రక్షలు కట్టుకొనగా తీర్థ ప్రసాదాలను అందిస్తూ రక్షాబంధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. రక్షాబంధన కార్యక్రమం పూర్వకాలం నుండి ఉన్న దని గతంలో దేవతల కాలంలో గణాలకు అధిపతి అయిన విగ్నేశ్వర స్వామి కి దేవతలు రక్ష కట్టారు అని అలెగ్జాండర్ కు రుక్సానా రాఖీ కట్టి అన్న చెల్లెల అనుబంధం గుర్తుచేస్తుందని అన్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధానికి రక్ష బంధనం అన్నారు. రక్షాబంధనంతో నేను నీకు రక్ష నీవు నాకు రక్ష అనే నినాదాన్ని ప్రజలు స్వీకరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**- వెల్లివిరిసిన ప్రేమానురాగాలు**



**తొర్రూరు, ఆగస్ట్ 9 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా , తొర్రూర్ డివిజన్ పరిధిలోని పలు మండలాలు, మండలాల చెందిన గ్రామాల్లో శనివారం నాడు రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలను ప్రజలు సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాలతో, అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అక్కా, తమ్ముళ్లు, అన్నా, చెల్లెల్ల సోదర ప్రేమకు, ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు, సోదర, సోదరీ మణుల అనురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుండి అక్క, చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు అనునిత్యం ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ తమ ఆశీర్వాదాలను, శుభాకాంక్షలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళలు తమ తమ సోదరులకు రాఖీలు కట్టి కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు ఆకాంక్షించారు. తమకు రాఖీలు కట్టి ఆశీర్వదించిన సోదరీమణులకు సోదరులు తమ శక్తిమేరకు కానుకలు అందజేసి తమ తోబుట్టువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. జీవితాంతం తమ సోదరీమణులకు తాము అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాఖీలు అమ్మే దుకాణాలు, స్వీట్ షాపులు మహిళలు యువతులతో కళకళలాడుతూ సందడిగా కనిపించాయి. రాఖీలు కట్టిన తోబుట్టువులు తమ సోదరులకు మంగళ హారతులు ఇచ్చి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సాహాలతో సందడి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి తిలక ధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారో గ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా ఝాన్సి అక్క బాగున్నవా? అని అడిగి, రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు. రాఖీ పండుగ సోదరుడు,సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు..

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు...



**మహాముత్తారం, ఆగస్టు 9. ప్రజాజ్యోతి :** మండలంలోని యామనపల్లి గ్రామములో శనివారం ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను నాయకపోడ్ మండల అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొముర౦ భీమ్ కు పాలాభి షేకం చేసి పూలమాల వేశారు. జై ఆదివాసీ అని నినాదాలు చేశారు.అనంతరం వెంకట్రాజం మాట్లాడుతూ..జల్ జంగల్ జమిన్ భూమి భుక్తి విముక్తి నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు కొముర౦ భీమ్ అని కొనియాడారు.అటవీ సంపద పై ఆదివాసీలకు ఉన్న హక్కులను కాపాడటానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.నిజాం పాలకులను గడ గడ లాడించిన వీరుడు అనిఅన్నారు.ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, నాయకపోడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పిల్లి నాగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్ర ప్రసాద్, రవి, ఆదివాసీ నాయకపోడ్ నాయకులు కండెల లచ్చయ్య, మేకల మహేందర్, రాంనేని సుధాకర్, పిట్టల సమ్మయ్య, నాగిడి మహేష్, రియన్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- జై ఆదివాసి నినాదంతో హోరు
- హక్కుల అమలు కోసం దిక్కులు పిక్కటిల్లెలా నినాదాల
- సహజ వనరుల పైన సర్వ హక్కులు మావే
- ఆదివాసీ చట్టాలు అమలు చేయకపోతే స్వయం పాలన ప్రకటించు కుంటాం
- ఖనిజాల కోసమే ఆదివాసీల పైన దాడులు
- ఆదివాసీల పైన రాజ్య హింస పెరుగుతుంది
- ఫ్యూడలిజం,పాసిజం ఆదివాసీల పైన పెరుగుతోంది
- గూడెల నుండీ వేలాదిగా తరలి వచ్చిన ఆదివాసీలు
- సహజ వనరులను కొల్లగోడితే ఊరుకునేది లేదు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చు కోవాలన్న ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ







**వెంకటాపురం,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం శరవేగంగా అంతరించి పోతున్న మూల వాసుల పట్ల ఐక్యరాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు.ఆదివాసీ జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ఆగష్టు -9 శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసీ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొబ్బరి కాయలు కొట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఉపాధ్యాయులు,ఉద్యోగులు ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేశారు.కొమరం భీమ్ దాదకు ఘనంగా పూలమాలలు వేశారు.అనంతరం సిఐ ముత్యం రమేష్ ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ఆరాధకులు అని కొనియాడారు.ఆదివాసీ నాయకులు ఉయిక శంకర్,కొర్స నర్సింహా మూర్తి,వాసం నాగరాజు,పూనెం రాంచదర్,సిద్దబోయిన సర్వేశ్వర్ రావు,పూనెం ప్రతాప్,పూనెం సాయి,చింత సమ్మయ్య,చింత సర్వేష్ మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమనకాండ కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ఆపరేషన్ కగార్ తో ఆదివాసీల పైన మారణకాండ కొనసాగిస్తున్నారని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు.ఆదివాసీలు తరాలుగా కాపాడిన సహజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోళ్లగొడుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సహజ సంపద పైన సర్వ హక్కులు ఆదివాసీలకే ఉన్నాయని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.ఇప్పటికే 20230 గనుల్లో సహజ వనరులను తోడేస్తున్నారని అన్నారని,70 శాతం బొగ్గు ఐదో షెడ్యూల్ ప్రాంతం నుండి వెళ్తుతోందని అన్నారు.ఆపరేషన్ కగార్ కాదని ఆపరేషన్ ఆదివాసీలు అని నాయకులు అన్నారు.ఐదో షెడ్యూల్ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశాన్ని ఆర్థికంగా ఆదుకునేది ఆదివాసీ సంపదే అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల వాసుల పైన ముప్పేట దాడులు చేస్తున్నా న్యాయస్థానాలు,మేధావులు మౌనం వహిస్తున్నారని విమర్శించారు.ఆదిమ తెగల్లో నిరక్షరాస్యత,నిరుద్యోగం శరవేగంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జి.ఓ నె.3 తక్షణమే పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని,పాలకులు ఆదివాసీలను ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని అన్నారు.మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారిపై ఆదివాసి సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో భారీ ప్రదర్శన చేశారు.ర్యాలీ కారణంగా రహదారికి ఇరువైపులా రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి.వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం ప్రతాప్,పర్శిక సతీష్,సోమరాజు,రేగా గణేష్,తురస చంటి,యాసం రాజు,ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరావు,ఎట్టి బాబురావు,బుజంగా రావు,పసుల సూర్యల నారాయణ,అందరావు,ప్రణవి,భవాని,అంగన్వాడీ ఉద్యోగులు వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**వల్లూరి ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పడమటింటి యేసుపాదం**



**దేవరుప్పుల ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాసరావు సమక్షంలో అవార్డుల ఎంపిక జరుగుతున్నట్లు వల్లూరి ఫౌండేషన్ ఇండియా సెక్రెటరీ, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 17న రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్సీ విజయశాంతి, ఓయు ప్రొఫెసర్ కాసిం, సినీ ప్రముఖులు బాబు మోహన్, అలీ, సుమన్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందజేస్తారని తెలిపారు. సామాజిక, సేవా పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా రంగం, కళ, విద్య, వైద్యం, వ్యాపారం, సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర రంగాలలో ప్రతిభావంతులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్యర్యంలో అందజేసే ఎన్టీఆర్ సేవారత్న అవార్డు, రతన్ టాటా సేవా రత్న అవార్డు, మదర్ తెరిసా సేవా రత్న అవార్డు, సావిత్రిబాయి పూలే సేవా రత్న అవార్డు, జ్యోతిరావు పూలే సేవా రత్న అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డు, స్వామి వివేకానంద సేవా రత్న అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవా రత్న అవార్డు, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవా రత్న అవార్డు, ఎస్పీ బాలసుబ్రమణ్యం సేవా రత్న అవార్డు, దళిత రత్న అవార్డు, పద్మ చక్ర అవార్డు, గౌరవ డాక్టరేట్ తదితర పేరుగాంచిన అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని యేసుపాదం తెలిపారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ఈనెల13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నాయని ఆసక్తి గల ప్రతిభావంతులు పూర్తి వివరాలకు 93810 13197 గల సెల్ నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



**కొత్తగూడ ఆగస్టు 9 ప్రజా జ్యోతి :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పండుగ సందర్భంగా... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా కొమరం భీం విగ్రహనీకి పూలమాల సమర్పించి ఆదివాసీ ల ఐక్యత వర్ధిల్లాలి అని అంటూ నినాదాలు చేశారు, ఈసందర్భంగా వజ్జ సారయ్య గారు మాట్లాడుతూ ప్రపంచనీకి నాగరికత నేర్పిన ఆదివాసులు రానున్న రోజుల్లో మరింత ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలి,, అన్నారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, డీసీసీ జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూపు సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్,జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్,బ్లాక్ కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి, యూత్ మండల ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, యాదగిరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులను పరిరక్షించాలి

**జేఏసీ చైర్మన్ -వర్స ప్రకాష్**





**బయ్యారం, ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం, కొత్తపేట గ్రామాలలో కొమరం విగ్రహం వద్ద ఘనంగా నివాళులు కార్యక్రమం నిర్వహించారు.కొత్తపేట గ్రామంలో కొమరం భీం విగ్రహానికి పూలమాలనేసి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయంతో కొత్తపేట కరెంట్ ఆఫీస్ నుండి గంధంపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి బయ్యారం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి కోదండరాం ఫంక్షన్ హాలులో జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, పూనేం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ ,ఈస వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ,వట్టం ఉపేందర్ రాష్ట్ర అధ్యక్షులు, వేప సీతయ్య బిజెపి రాష్ట్ర సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి హక్కుల దినోత్సవం రోజున హక్కుల పరిరక్షణకై ఆదివాసి సమాజం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తీర్మానాన్ని ట్రైబల్ అడ్వైజర్ కమిటీ,తెలంగాణ రాష్ట్ర గవర్నర్.. రాష్ట్రపతి కీ పంపడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రమణ లక్ష్మయ్య, పొడుగు శ్రీనాథ్, ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జా,వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ ఊకె పద్మ, టీచర్ యూనియన్ కోటయ్య, నారాయణ, నారాయణమ్మ ,బయ్యారం,జేఏసీ వైస్ చైర్మన్ అలెం కృష్ణ,జేఏసీ కన్వీనర్ సనప సోమేశ్ ,వివిధ గ్రామ పంచాయతీల దొర, పటేల్ రాజకీయ నాయకులు,ఆదివాసి ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కులను కాపాడుదాం



**కొత్తగూడ ఆగస్టు 9 ప్రజా జ్యోతి :** ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాల మూలంగా తన హక్కులను కోల్పోతున్న ఆదివాసి గిరిజన ప్రజానీకం ఆగస్టు 9ని హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. కొత్తగూడలోని కొమురం బీమ్ విగ్రహంకు పూలమాల వేసి నేడు జోహార్ అర్పించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఐదు,ఆరు షెడ్యూల్ ఉల్లంఘిస్తూ పాలకవర్గాలు పరిపాలన సాగిస్తున్నాయని అన్నారు. తమ పై సాగుతున్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా ఆంగ్లేయులపై 75 సార్లు తిరుగు బాట్లు చేసిన ఘన చరిత్ర ఈ దేశ ఆదివాసులకు ఉందని రవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అపార ఖనిజ అటవీ సంపదలను విదేశీ స్వదేశీ భవన జాతి కంపెనీలకు దార దత్తాం చేయడానికి నూతన చట్టాలు తీసుకొస్తున్నారు. ఆదివాసి ప్రజలను నిర్మూలించే లక్ష్యంతో సాగుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవటానికి ఆదివాసి గిరిజన ప్రజలతోపాటు దేశ పీడిత ప్రజలు సంఘటితం కావాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసి ప్రాంతాలను గంపగుత్తగా రాసియడం జరిగిందని ఇది సహజ న్యాయ సూత్రాలకు రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలను ఆదివాసీ గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఇచ్చి వాటి అమలకు పూనుకోవటం లేదని అన్నారు. పిసా చట్టం, వనఫ్ 1/70, గిరి గిలాని కమిషన్ల సూచనలు ఉల్లాంగణాలు ఉదేశ పూర్వకంగానే జరుగుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఆదివాసి గిరిజన ప్రజలకు దూరం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా గత పోరాట వీరులైన కొమరం భీమ్, బీర్సా ముండా అల్లూరి, ఇలాంటి ఎందరో వీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఈక భిక్షమ్, రైతు సంఘం నాయకులు కుర్సం రంగయ్య,కంగాల పాపయ్య, వీరాస్వామి, టియూసిఐ జిల్లా నాయకులు పూనెం రవి కుమార్, మిడటపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాలు పొందిన రైతులు ఈ నెల 12లోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి రజిత బన్న**



**నల్లబెల్లి, ఆగస్టు 9(ప్రజాజ్యోతి) :** రైతు భీమా-2025 దరఖాస్తుల స్వీకరణ వరంగల్ జిల్లాలో కొనసాగుతోంది. ఈసారి కొత్తగా పట్టాదారు పాస్‌బుక్కులు పొందిన రైతులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం విశేషం అర్హులైన రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్‌బుక్ ప్రతులు. పూర్తి చేసిన దరఖాస్తుపై రైతు సంతకంతో పాటు, సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని శనివారం మండల వ్యవసాయ అధికారి రజిత బన్న తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం రైతు కుటుంబాలకు భద్రత కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంలో భాగస్వామ్యం కావాలనుకునే రైతులు ఆగస్టు 12 లోగా దరఖాస్తు సమర్పించాల్సి ఉంది గడువు సమీపిస్తున్నందున చివరి రోజుల్లో రద్దీ పెరిగే అవకాశముందని కాబట్టి ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

## కేజీబివి బాలికల పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా బయ్యారం ఎస్సై తిరుపతి కి మండల కేంద్రంలోని కేజీబివి బాలికల పాఠశాలలో బాలికలతో రాఖీ పండుగ జరుపుకునేందుకు ఎస్సై తిరుపతి ని ప్రత్యేకంగా శనివారం ఆహ్వానించారు. ఆహ్వానాన్ని పురస్కరించుకొని, ఎస్సై తిరుపతి బాలికల హాస్టల్ కు చేరుకొని బాలికలతో రాఖీలు కట్టించుకొని,రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలికల మహిళల రక్షణకై పోలీసులు తోబుట్టులా పనిచేయాలని,తమ ఆపద సమయంలో త్వరగా స్పందించి మమ్మల్ని రక్షించి న్యాయం చేయాలని ఎస్సైని కోరారు. ఓ అన్నలా,సోదరుడిలా ఆదుకోవాలని ఎస్సైని విద్యార్థినీలు కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,సిఆర్టి,పీజీ సిఆర్టి,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో పద్మశాలుల జంధ్యాల పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి ఆగస్టు 09/ ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో జంధ్యాల పౌర్ణమి వేడుకల్లో భాగంగా పద్మశాలిలు పంచ గుల్ల ఓంకారేశ్వర దేవాలయం లో భక్త మార్కండేయ మహర్షికి శనివారం పట్టు వస్త్రాలను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, చిలుకమారి ఉప్పలయ్య ఆధ్వర్యంలో వారి ఇంటి నుండి పద్మశాలిలు ;బ్యాండ్ మేళాలతో ఆలయనికి చేరుకొనిఅర్చకులు గంగు దీపక్ శాస్త్రీ; శ్రీ భక్త మార్కండేయ స్వామికి; పంచామృతా భిషేకం ,గణపతి హోమము, యజ్ఞోపవిత ధారణ నిర్వహించారు. ఈ వేడుకలను పద్మశాలిలు పాల్గొని జంజిరాలను. యజ్ఞోపవితాదారణ చేసి, గాయత్రీ మంత్రం షోడశ ఉపచార పూజతో, మార్కండేయ పూజతో ఉచ్చరించి భక్తి శ్రద్ధలతో జంజిరాలను ధరించి నూలు పోగు ఉద్భవించిన పవిత్రమైన నూలు పౌర్ణమి, రక్షా బంధన్ ను పద్మశాలిలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య ,చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుదర్శన్, కోశాధికారి చిలుకమారి సోమేశ్వర్, చిదురాల మార్కండేయ, చిలుకమారి వరప్రసాద్, కాటబత్తిని సోమేశ్వర్, వైట్ల పుండరీకుడు, పెనుగొండవెంకటేశ్వర్లు, మేడారపు రామస్వామి, సోమనారా యణ,గజ్జెలి వెంకన్న, వల్లాల గౌరయ్య, ఎనగందుల శ్రీనివాస్, గూడెల్లి సోమశేఖర్, ఉపేందర్, చిలుకమారి రమేష్, వైట్ల శ్రీహరి, సత్యం, సమ్మయ్య, పెనుగొండ గౌరయ్య, సోమనాదం, ఉప్పలయ్య, వల్లాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణి




**బయ్యారం, ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ చైర్మన్ వేనిగల్ల రవి కుమార్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం చేతన ఫౌండేషన్ సహకారంతో 50 కుట్టుమిషన్లు 50 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు,స్వయం ఉపాధి కోసం 50 మందికి కుట్టు మిషన్లు,చిరు వ్యాపారస్తులకు 50 మందికి నాలుగు చక్రాల తోపుడు బండ్లు. 60 మందికి కృత్రిమ పాదాలు ఫౌండేషన్ తరపున అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్,సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన,చేతన ఫౌండేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు, దొడ్డ సీతారామయ్య, తాతా గణేష్, చంద్రకాంత్ నవీన్,ఎస్.కె రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా - చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ ఆగస్టు 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు.. సమాజంలో





ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికీ నిజమైన సార్ధకత లభిస్తుందన్నారు. సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు., తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ.......రాఖీ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించింది అని అన్నారు. ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్ కు రాఖి కట్టిన ఉద్యమ నాయకురాలు కవిత

చిట్యాల ఆగస్టు 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాఖి పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన




తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కు ఆయన స్వగృహంలో సోదరి ఉస్మానియా యూనివర్శిటీ జేఏసీ నాయకురాలు, మాజీ పి.డి.ఎస్.యు అధ్యక్షులురాలు తెలంగాణ ఉద్యమకారురాలు బోయినపల్లి కవిత కూతుర్లు ప్రేక్షశ్రీ, శ్రీనిక తో కలిసి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లల్ల, అక్క తముళ్ల అనుబంధానికి, ఆత్మీయ అనురాగాలకు ప్రతీక రాఖి పండుగ అని, ప్రతి సంవత్సర%శీ% రాఖీ పండుగ ను జరుపుకోవడం ఎంతో మాటల్లో చెప్పలేని సంతోషం కలుగుతుందని కవిత అన్నారు.

## బుద్ధవనం సందర్శనకు న్యూయార్క్ బౌద్ధాచార్యుని ఆసక్తి

### బౌద్ధ పరిశోధకుడు శివనాగిరెడ్డి

నాగార్జునసాగర్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): అనేక బౌద్ధ వారసత్వ ఆకర్షణలతో పేరుగాంచిన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని,నాగార్జున కొండను సందర్శించడానికి న్యూయార్క్ లోని మహాయాన బుద్ధ విహార ప్రధానాచార్యుడు ఆసక్తి కనపరిచారని బౌద్ధ



పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్,సిఈఓ,డా.ఈమని శివనాగిరెడ్డి తెలిపారు.న్యూయార్క్ లోని బౌద్ధాలయాల సందర్శనలో భాగంగా శనివారం నాడు ఆయన నుయార్క్ కెనాల్ వీధిలోని మహాయాన బౌద్ధాలయాన్ని సందర్శించి,తెలుగు నేలపై గల ప్రసిద్ధ బౌద్ధ స్థావరాలను,ప్రత్యేకించి,బుద్ధవనం,నాగార్జున కొండలను సందర్శించమని ఆహ్వానించి నట్లు చెప్పారు.బుద్ధవనంలో ఆచార్య నాగార్జుని రచనలపై ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పాలనీ,అమెరికాలోని బౌద్ధాలయాలు,విహారాల ప్రతినిధులు,కృష్ణ తీరంలో విలసిల్లిన ప్రముఖ బౌద్ధ స్థావరాల వివరాలను తెలుసుకోవడానికి తగిన సమాచారాన్ని అందజేయమని ఆయన కోరారని శివనాగిరెడ్డి తెలిపారు.తాను త్వరలో బుద్ధవనం అధికారులను కలిసి ఈ విషయంపై చర్చించి,కేవలం దక్షిణాసియా దేశాల నుంచేకాక యూరోప్,అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త,న్యూయార్క్ యార్క్ తెలుగు లిటరరీ అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధి,కథా రచయిత,డా.కలశపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారని శివనాగిరెడ్డి తెలిపారు.

## ది స్టాండర్డ్ స్కూల్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

నాగార్జునసాగర్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ ది స్టాండర్డ్ పాఠశాలలో



ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలను కరస్పాండెంట్ ఘనంగా నిర్వహించారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా పైలన్ కాలనీ ది స్టాండర్డ్ స్కూల్ యాజమాన్యం చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో రాఖి పండుగను ఘనంగా నిర్వహించారు, విద్యార్థిని,విద్యార్థులతో రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు,ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగప్రతి సంవత్సరం మా పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది,రాఖీ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరిస్తూ వారికి అన్ని పండగ వివరాలను వివరిస్తూ,సామాజిక అంశాలపైన అవగాహన కల్పిస్తున్నామన్నారు.మా పాఠశాలలో కులమత బేధాలు లేకుండా



అన్ని పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటామని అన్నారు,రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అనురాగాలను కలగలిపిన ఈ రాఖీ పండుగ జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు,పండగ విశిష్టత




వేడుకలు విద్యార్థులకు వివరించడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు, శ్రీలత పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీలతకు పాఠశాల ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్న మోడీ

**బీహార్లో 65 లక్షల మంది ఓట్ల గల్లంతు మోడీ పనే**

**వ్యతిరేకుల ఓట్లు తొలగించడం**

**దొంగ ఓట్లు నమోదు చేయడం**

**మోడీకి వంత పాడుతున్న ఎన్నికల కమిషన్**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి జహంగీర్**

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి) : దేశంలో ఓట్ల దొంగతనానికి పాల్పడడం వల్లనే ప్రధాని మోడీ బిజెపిని గెలిపిస్తూ వస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ విమర్శించారు. త్వరలో ఎన్నికలు జరగబోయే బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్ల గల్లంతు జరిగిందని ఆరోపిస్తూ ఇండియా కూటమి చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో సిపిఎం పార్టీ నల్ల జెండాలతో నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ దేశంలో ఎన్నికలు జరుగుతున్న ప్రతి రాష్ట్రంలో ముందస్తుగా బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓటర్లను నమోదు చేయిస్తూ ఓట్ల దొంగతనాలకు మోడీ ప్రభుత్వం



పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికే దేశంలో పలు రాష్ట్రాలలో ఇలాంటి ఓట్ల దొంగతనాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతూ గెలుస్తూ వస్తున్నదని విమర్శించారు. నవంబర్ నెలలో బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్నాయని తెలిసి ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్న 65 లక్షల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించారని ఆరోపించారు. అలాగే బిజెపికి అనుకూలంగా దొంగ ఓట్లను నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఇలాంటి నీచమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓట్ల అక్రమాలకు ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. బీహార్లో ఓటర్ల జాబితాలను సరిదిద్దిన తర్వాతే ఓట్లను నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం ఏమాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నద న్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగాని పెద్దులు, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు చింతకాయల నరసింహ, రాచకొండ కృష్ణ, శివశెట్టి లాలయ్య, చాడ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సాగు తాగునీటి కోసం సిపిఎం పోరుబాట

### ప్రభుత్వ పథకాలు అమలు సిపిఎం నిరసనలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి జహంగీర్

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి):




జిల్లాలోని పెండింగ్ లో ఉన్న సాగు తాగునీటి కోసం సిపిఎం పోరపాటు కార్యక్రమాన్ని చేపట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దొంతగాని పెద్దులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎండి జాహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు సాగు నీరులేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే తాగునీటి సమస్య గ్రామాల్లో వెంటాడుతున్నదన్నారు. గత మూడు సంవత్సరాలుగా సరైన వర్షాలు లేక వ్యవసాయ బోరుబావులన్నీ ఎండిపోతున్నాయన్నారు. గ్రామాలను తాగునీటి సమస్య ప్రారంభమైందన్నారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. ప్రభుత్వం పేదలకు ఇస్తారన్న ఇందిరమ్మ ఇళ్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేయకుండా ఇష్టం వచ్చిన వారికి ఇండ్లు ఇచ్చారన్నారు. నిజమైన పేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అదే నూతన రేషన్ కార్డులు పెన్షన్లు కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకొని ఆన్లైన్ సెంటర్ల వద్ద ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యలపై సిపిఎం పార్టీ గ్రామ పంచాయతీల వద్ద ధర్నాలు నిరసనలు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసచారి. మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జనగల నరసింహ, దౌల జంగయ్య, చాడా నరసింహా, శివశక్తి లాలయ్య, బత్తుల వెంకటేశం, కర్తాల భిక్షం, రాచకొండ కృష్ణ, కుకుడాల మంగమ్మ, గుండు జంగయ్య, సుర్వి కృష్ణమూర్తి, సుదర్శనచారి, శంకరయ్య, స్వామి, బిక్షపతి, కిరణ్, గాలయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ**

**రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

నల్గొండ ఆగస్టు 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర రోడ్లు




భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు. ఒకరి కొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. అన్న చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ళ అని అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భవదినోత్సవ వేడుకలు

నాగారం ఆగస్టు 9 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో శనివారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎస్ కె వలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతో మంది నాయకులు తయారు అయ్యారు అని అన్నారు.యువకు లు ఉత్సాహం తో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం బయ్యం వెంకన్న అనంతుల వెంకటయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ బద్రి సైద మంగదుడ్ల దశరథ నాగరాజు ఉపేందర్ సురేష్ గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రోచ్చారణలతో సామూహిక గాయత్రీ ధారణ

**భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, చిట్యాల శివాలయంలో ప్రత్యేక పూజలు**

చిట్యాల ఆగస్టు 09(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలోని శివాలయంలో చిట్యాల భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు శనివారం గాయత్రీ ధారణ మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. మంత్రోచ్చారణలతో




సామూహిక గాయత్రీ ధారణ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడు శివాలయంలో పద్మశాలీలు హాజరై గాయత్రీ ధారణ కార్యక్రమంలో పాల్గొని కొత్త యజ్ఞోపవీతం ధరించి గాయత్రి మంత్రాన్ని జపిస్తారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, వలకీర్తి రమేష్, జెల్లా సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కై దరఖాస్తు చేసుకోవాలి:మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య

నిడమనూరు,ఆగస్టు 09(ప్రజా జ్యోతి) : రైతు బీమాకై మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని నిడమనూరు వ్యవసాయ విస్తరణ అధికారి మునికృష్ణ శనివారం పేర్కొన్నారు . జూలై 05 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు బీమా కోసం ఆగస్టు13వరకు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని 14ఆగస్టు1966 నుంచి 14ఆగస్టు2007 మధ్య జన్మించిన రైతులకు రైతు భీమా కింద నమోదుకు అర్హులని తెలిపారు.పుట్టిన తేదీ ఆధార్ ప్రకారం మాత్రమే పరిగణించబడుతుందన్నారు. రైతులు రైతు ఎన్రోల్మెంట్ ఫారం ,పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు , అతను లేదా ఆమె నామిని ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు,తీసుకొని అధికారులకు స్వయంగా సంప్రదించి ఇవ్వాలని ఏవో మునికృష్ణ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి రాఖీ.. అన్నాచెల్లెలు బంధం ప్రతీక..



**దుర్కి బాన్స్వాడ ఆర్ సి ఆగస్టు 08 ప్రజా జ్యోతి** బాన్సువాడ నియోజకవర్గం దుర్కి గ్రామానికి చెందిన చెందిన ఒక యువకుడు వినూత్నంగా అన్నాచెల్లెలు బంధాన్ని గుర్తుచేశారు. రాఖీ పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన తెలంగాణ స్టూడెంట్ పరిషత్ అధ్యక్షులు శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి స్థానికంగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి స్వయంగా రాఖీ కట్టారు. అంబేద్కర్ సమాజానికి సమానత్వం, సోదరభావం, హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయనను అన్నగా భావించి కుమారుడు సాయి తేజ్, కుమార్తె వర్షిని తో కలిసి రాఖీ కట్టడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ సంఘటన స్థానిక ప్రజల్లో ఆసక్తి రేపగా, పలువురు యువకుడి ఆలోచనను అభినందించారు. అన్నాచెల్లెలు బంధం రక్తసంబంధాలకే పరిమితంకాకుండా, స్ఫూర్తి దాతలతోనూ ఏర్పడవచ్చని సందేశం అందించారు.

## అక్క తమ్ముల్ల అనురాగానికి ప్రతీక ఈ రక్ష బందన్: పోచారం



**బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 09 ప్రజా జ్యోతి** రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ సందర్భంగా బాన్సువాడ లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డికి రాఖీ కట్టిన అక్క శ్రీమతి దొడ్ల సత్యవతి అన్నా చెల్లెళ్ల అనుబంధానికి, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. ఈ రక్షా బంధన్ వేడుకను ఘనంగా ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

### కామారెడ్డి పట్టణ బ్రాహ్మణ
## పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 9. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని త్రిశక్తి పీఠం ఆలయంలో జరిగిన రక్షాబంధన్ వేడుకలలో భాగంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శనివారం పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణ బ్రాహ్మణ పరిషత్ వాడి ఆహ్వానం మేరకు ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు అన్నా చెల్లికి, అక్క తమ్ముడితో పాటు ప్రతి ఒక్కరు సోదర భావంతో ఈ బంధాన్ని ముడి వేసుకోవడానికి రక్షాబంధన్ పేరుతో ఉత్సవాలు జరుపు కుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా బలపేతం కావడమే కాకుండా దేశానికి ధనవంతు సహకారం అందించే విధంగా ప్రతి రంగంలో రాణించి దేశ ప్రతిష్టను కాపాడాలని అన్నారు. మనం బాగున్నప్పుడే దేశం బాగుపడుతుందని ప్రతి ఒక్కరు ఒకరికొకరు రక్షతోపాటు దేశానికి రక్షగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా వాసులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
## రాఖీ కట్టిన కామారెడ్డి తాజా మాజీ మున్సిపాల్ చైర్పర్సన్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి)** శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా గడ్డం ఇందు ప్రియా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టారు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుంది అని తెలిపారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి మేము మీకు రక్ష మాకు మీరు రక్షా అనే నినాదాన్ని చాటుతారని అలాగే తెలంగాణ ఆడపడుచులకు రాఖీ పండగ శుభాకాంక్షలు అని తెలిపారు.

## కమ్మర్పల్లి పద్మశాలి సంఘములో రాఖీ పండగ వేడుకలు



**కమ్మర్పల్లి ఆగస్టు 9,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు చింత హన్మంత్, కార్యదర్శి శంకర్, కృషియర్ డాక్టర్ హన్మంత్. కులదైవం మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వేద పండితులు చిలివేరి శ్రవణ్ కుమార్ రామానంద్ చక్కటి మంత్రోత్సవంతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు జంజం ధరించి నేను నీకు రక్ష నువ్వు, నాకు రక్ష. మనం ఇద్దరం కలిసి సంఘానికి మరియు సమాజానికి రక్ష, అంటూ రాఖీలు కట్టుకున్నారు. అనంతరం సంఘ సభ్యులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అలాగే గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై చర్చించడం జరిగింది. పర్యావరణాన్ని పరిరక్షించాలని సంకల్పంతో మట్టి వినాయకుడిని ప్రతిష్టించాలని సర్వసభ్య సమావేశం తీర్మానించింది.గణపతి విగ్రహం దాత ఆడిచర్ల రజనీకాంత్ రాజేశ్వర్, మహా అన్నదాన ప్రసాదం దాత రామస్వామి వీరిని సంఘ సభ్యులు అందరూ కరతాల ధ్వనులతో స్వాగతించారు.

## సిరికొండ రెండవ పద్మశాలి సంఘం కమిటీ ఎన్నిక



**సిరికొండ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కేంద్రంలో శనివారం నూతనంగా రెండవ పద్మశాలి సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మొదటగా సంఘ భవనంలో అధ్యక్షుడుగా దాసరి మారుతిని ఉపాధ్యక్షుడు లోకం ఆనంద్ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్ క్యాషియర్ దాసరి మురళి సలహాదారులుగా భోజన్న, దోమల గంగాధర్, గోస్కొండ గంగాధర్, సంఘం సభ్యులు నారాయణ, కిరణ్, దేవయ్య, శశాంక్, గోవర్ధన్, భరత్, రాజు, సతీష్ తదితరులు సంఘ సభ్యులు ఉన్నారు. అనంతరం నూలు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూలు పూర్ణిమను పురస్కరించుకొని నిర్వహించిన సంఘ సర్వసభ్య సమావేశంలో పద్మశాలిల కుల దైవమైన మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు నూలు పూర్ణిమ (జంధ్యాల పూర్ణిమ) సందర్భంగా సంఘ సభ్యులు అందరూ గాయత్రి మంత్రం జపం చేసి జెన్యూన్ స్వీకరించారు అనంతరం సంఘంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సభ్యులందరూ ఒక్కరితో ఒక్కరి కలిసి రాఖీలు కట్టుకున్నారు ఒకరికొకరు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### పద్మశాలి సంఘం
## ఆధ్వర్యంలో జంధ్యాల పున్నమి వేడుకలు



**సదాశివనగర్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి)** మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి జా%శీ%ద్యాల పున్నమినీ ఘనంగా నిర్వహించారు. మార్కుండేయ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జా%శీ%ద్యాలను ధరించారు. ఒకరు నొకరు రాఖీ కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మ సాయిబాబా, ఉపాధ్యక్షులు చౌకి ఆంజనేయులు, కోశాధికారి శామయి మహీందర్, కార్యదర్శి మేరుగు వెంకటస్వామి, రాజారాం, తిరుపతి, నర్సయ్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఇండ్ల మధ్య వైన్స్ షాప్
### - ఇబ్బందిలో కాలనీవాసులు




**కమ్మర్పల్లి ఆగస్టు 09,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఇండ్ల మధ్య లో వైన్స్ షాప్ లు ఉండటం వలన ప్రజలు ఇబ్బంది లు ఎదురు కుంటనారు. వైన్స్ షాప్లో మద్యం కొనుగోలు చేసి పర్మిట్ రూమ్ లేక పోవడం తో వైన్స్ వెనుకాల తాగుతున్నారు. వైన్స్ చుట్టూ పక్కల కుటుంబల వాళ్ళు అవస్థలు పడ్తున్నారు.వైన్స్ ఎదురు గా కాలి స్థలము ఉండటంతో మద్యం తాగి నానా హంగామా చేస్తున్నారు. సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు.

## ఉప్లూర్ పద్మశాలి సంఘములో రాఖీ వేడుక



**కమ్మర్ పల్లి ఆగస్టు 9,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ ఓం మార్కండేయ పద్మశాలి సంఘం నందు రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమం సంఘ సభ్యులు అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నందగిరి దయానంద్, సభ్యులు గన్నేరు కేదార్నాథ్, దాసరి రవి, పోతు దామోదర్, పోతు మురళి, సాంబార్ అశోక్,సాంబార్ కిషన్,శ్రీమల దేవన్న, పోతూ అంబారీస్, నందగిరి శ్రీధర్, పోతు నాగరాజు, అడిచర్ల అనిల్, పోతూ నడిపి నరసయ్య లు పాల్గొన్నారు.

### ఎంపీ నిధుల నుండి తాళ్ల
## రామడ్గు గ్రామంలో హైమస్ లైట్ ఏర్పాటు



**సిరికొండ ఆగస్టు 9( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తాళ్ల రామడ్గు గ్రామంలో శనివారం నూతనంగా హైమాస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హైమస్ లైటును జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రాజేశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇది ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి హైమాస్ లైట్ మంజూరు చేశారని బిజెపి జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ తెలిపారు. ఎంపీ అరవింద్ కు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారికి గ్రామ ప్రజల తరపున పార్టీ కార్యకర్తల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేల్దారి బోర్రన్న, నాంపల్లి పెద్ద బాలయ్య, తాటిపల్లి గంగాధర్, వెంకన్న, వినయ్, టి గమానేల్, పి గంగాధర్, మేతరి సాయిలు, శ్రీనివాస్, రాములు, జగదీష్, రమేష్, టి శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

### నూలు పూర్ణిమ వేడుకలు
## ఘనంగా జరుపుకున్న మొదటి పద్మశాలీలు



**సిరికొండ ఆగస్టు9 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో మొదటి పద్మశాలి సంఘ భవనంలో శనివారం నూలు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూలు పూర్ణిమను పురస్కరించుకుని నిర్వహించిన, సంఘ సర్వసభ్య సమావేశంలో పద్మశాలి కుల దైవమైన, మార్కండేయ మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంఘంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సభ్యులందరూ ఒకరితో ఒకరు కలిసి రాఖీలు కట్టుకున్నారు. ఒకరికొకరు రాఖీ పౌర్ణిమ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేశ్ పాండే భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు తడక గణేష్, క్యాషియర్ కొండ్ల రాజేందర్, దైవశెట్టి గురుడు రాజు, సంఘ సభ్యులు తాళ్ల శ్రీనివాస్, తాళ్ల రాజలింగం, కస్తూరి శ్రీనివాస్, బైరి నాగేష్, వెంగల్ రామచందర్, గురుడు శీను, డాక్టర్ రమేష్, తాడుక పురుషోత్తం, తడుక దాము, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ భవనంలో నూలు పూర్ణిమ వేడుకలు



**కమ్మర్ పల్లి ఆగస్టు 9,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలంలోని ఉప్లూర్ ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘ భవనంలో శనివారం నూలు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూలు పూర్ణిమను పురస్కరించుకుని నిర్వహించిన సంఘ సర్వసభ్య సమావేశంలో పద్మశాలి కుల దైవమైన మార్కండేయ మహర్షి చిత్ర పటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సంఘ సభ్యులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం సంఘ సభ్యులు నూలు పూర్ణిమ (జంధ్యాల పూర్ణిమ) సందర్భంగా సంఘ సభ్యులు అందరూ గాయత్రి మంత్ర జపం చేసి జంధ్యం స్వీకరించారు. సభ్యులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు.కార్యక్రమంలో ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం రమేష్, ఉపాధ్యక్షులు ఎనుగందుల శైలేందర్, కార్యదర్శి జిందం మల్లేష్, కార్యవర్గ సభ్యులు, జిల్లా పద్మశాలి యువజన సంఘం కార్యదర్శి యెనుగందుల శశిధర్, కార్యవర్గ సభ్యులు ద్యావరశెట్టి హన్మాండ్ల, దైవశెట్టి అంగరి రమేష్ మండల కార్యవర్గ సభ్యులు నాగుల ప్రసాద్, సంఘం సీనియర్ సభ్యులు యెనుగందుల జనార్ధన్, అలిశెట్టి సత్యం, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### రైతు బీమా దరఖాస్తు
## అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - వ్యవసాయ శాఖా అధికారి సిద్ధి రామేశ్వర్



**ఎడపల్లి ఆగస్ట్ 09(ప్రజాజ్యోతి)** కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన వారు రైతు బీమా కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 6వ తేదీలోపు కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొంది ఉన్న రైతులు వారికి సంబంధించిన క్లస్టర్ లలో రతి బీమా కొరకు ఈ నెల 12 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అందుకు కొరకు రైతు పట్టాదారు పాసు పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ ను జతపరిచి ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం రైతు భీమా కొరకు పట్టాదారు తో పాటు నామినిగా ఉన్నవారు చనిపోయినట్లయితే మార్పులు చేర్పులు చేయవలసి ఉంటుందన్నారు. ఈనెల 12వ తేదీలోపు ఎడపల్లి మండలంలోని జనకంపేట పరిధిలోగల రైతు వేదికలో, ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబంధిత వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులను కలిసి రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకొని, చేర్పులు మార్పులు చేసుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రయాణికుల ప్రాంగణమా.. యాచకుల నిలయమా..





**ఎడపల్లి ఆగస్ట్ 09(ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రయాణికుల ప్రాంగణం యాచకులకు నిలయంగా మారింది. భోధన్ నుండి నిజామాబాద్ వరకు బోధన్ డిపోతో పాటు జహీరాబాద్ ,మహారాష్ట్ర బస్సులు నిత్యం నిజామాబాద్ వైపు వెళుతూ భోధన్ వైపు వస్తుంటాయి. ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులు ఉండడానికి సౌకర్యాలు లేక రోడ్డు పక్కన చెట్ల కింద బస్సుల కోసం వేచి ఉంటున్నారు. బస్టాండ్ మాత్రం యాచకులకు నిలయంగా మారింది. యాచకులు పడుకోవడం అక్కడే మలవిచార్జన చేయడంతో దుర్వాసన రావడం పట్ల ప్రయాణికులు తీవ్ర అసహ వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ బోధన్ ఆర్టీసీ డిపో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఎడపల్లి మండల వాసులు అధికారుల పనితీరుపై మండిపడుతున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి ఇతర పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు ద్వారా ప్రయాణం చేసుకునే అవకాశం ఉంది. అలాగే పాఠశాల కళాశాల బాల బాలికలు యువత కూడా బస్టాండ్కు వస్తుంటారు. కానీ బస్టాండ్ లో మౌలిక సౌకర్యాలు సదుపాయాలు లేకపోవడం పట్ల ప్రయాణికులు చెట్ల కిందనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. బస్టాండ్ లోకి బోధన్ డిపో బస్సులు రావడం లేదు.బస్టాండ్ ప్రాంగణం వర్షపు నీటితో బురద మాయంగా మారింది. బోధన్ ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ప్రయాణ ప్రాంగణం ఈ పరిస్థితికి ఎదురయ్యిందని ఎడపల్లి మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బోధన్ డిపో ఆర్టీసీ అధికారులు స్పందించి ఎడపల్లిలోని కొత్త బస్టాండ్ లో నివాసం ఉంటున్న యాచకులను అక్కడి నుండి పంపించి, బస్టాండ్లో మౌలిక సౌకర్యాలను, సదుపాయాలను ఏర్పాటు చేయాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆదివాసి దినోత్సవం.. కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులు



**మాక్లూర్ ఆగస్టు 9( ప్రజా జ్యోతి )** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ గ్రామంలో జిల్లా ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర తోటి కన్వీనర్ అత్రం కమల్ ,జగిత్యాల జిల్లా ఎస్టిఎసి అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసంగ వేణు హాజరై మాట్లాడుతూ.. ఆదివాసి తోటి జాతి సమస్యలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఆదివాసి తోటి పివిటి జిల్లాకు అందడం లేదని, జాతీయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం డబ్బులు ఉన్నప్పటికిని కింది స్థాయి వరకు అందడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తోటి సంఘం జిల్లా అధ్యక్షులు కొమరం కృష్ణ, రాష్ట్ర కోకన్వీనర్ ఆత్రం జగన్,కొడప్పయాదగిరి, ఆత్రం గజేందర్, కడప ముత్యం,మహిళా సంఘం నాయకురాలు ఆత్రం లక్ష్మీ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లి అక్క తమ్ముడు పేగు బంధమే రాఖి బంధనం

**సిరికొండ ఆగస్టు 9( ప్రజా జ్యోతి)** అన్నా చెల్లి అక్క తమ్ముడు పేగు బంధమే ఈ రక్షణ బంధనం సిరికొండ మండలంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే మహిళలు అన్నతమ్ములకు రాఖీలు కట్టడానికి కన్నవారి ఇంటికి బస్సులో ఆటోలలో బయలుదేరి వెళ్లారు. శనివారం బస్సులు ఆటోలు బస్టాండ్లు ఎక్కడ చూసినా జనం తండోపతండాలుగా కనబడ్డారు. రాఖీ దుకాణాలలో ఎక్కడ చూసినా జనం గుంపులు గుంపులుగా కనబడ్డారు. రాఖీ పండుగ రోజు అన్న చెల్లెలు ఆత్మీయకు ప్రతిరూపముగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగ అన్నకు చెల్లెలు రాఖీ కట్టి నోటి తీపి చేస్తారు చెల్లెళ్లకు డబ్బులు లేదా చీరలు కానుకగా ఆశీర్వాదంతో ఇస్తారు. రాఖీ పౌర్ణమి రోజు అక్క తమ్ముడు తో పాటు స్నేహితులు ఒకరిని ఒకరు కష్టసుఖాలో ఐక్యంగా ఉంటామని చేతికి రాఖీ కడతారు. నాకు నువ్వు రక్షణ నీకు నేను రక్ష అంటూ కట్టుకుంటారు. మన హిందూ సాంప్రదాయ ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు ఉత్తర సోదరి తన సోదరుడికి అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయం చేకూరాలని చెల్లెలు అన్నయ్యకు రాఖీ కడుతుంది. అన్నా చెల్లెలు అక్క తమ్ముడు మధ్య ప్రేమానురాగాలకు సూచికగా ఈ పండుగను జరుపుకుంటారు.







# రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలో ఆడబిడ్డలకు అందరికీ ఎన్నారై కంజర్ల చంద్రశేఖర్ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రాఖీ పౌర్ణమి సందర్భంగా నా అక్క చెల్లెళ్లకు చీరలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనని అందరూ తమ సోదరునిలా భావించి ప్రజాసేవలో తనతో అందరూ కలిసి రావాలని కోరారు. మునుముందు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి తన తాతగారైన మాజీ సర్పంచ్ శంకరప్ప ప్రజలకు చేసిన సేవను మర్చిపోకుండా, ప్రజల్లో ఒక్కడిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల రాము, కుమ్మరి లింగం, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, రెడ్డి మైసయ్య, ఉడుత శ్రీమన్, తోపాటు తదితరులు ఉన్నారు.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండగ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఏళ్లకాలం తోడునీడగా నిలిచేది సోదర, సోదరీమణుల బంధం రాఖీ
- ప్రేమ, ఆప్యాయతలు పంచుకునే ప్రేమబంధం
- శ్రావణ మాస పౌర్ణమి రోజు జరుపుకునే ఈ పండుగ రాఖీ
- టేక్మాల్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాఖీ పండుగలో పాల్గొన్న కలెక్టర్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** సోదర భావానికి ప్రతీకగా రాఖీ పండగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం టేక్మాల్ మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. రాఖీ పండగ సందర్భంగా బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలకు దీవెనలు అందించారు. మన దేశ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని అన్నారు. ఇది సాధారణంగా సోదరీమణులు తమ సోదరులైన అధికారులకు రాఖీ కట్టి, వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు. ఇది సమాజంలో సోదరభావం ఐక్యతను పెంపొందించడానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని , కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జార్జియా నుంచి ఇండియాకు వచ్చి రాఖీ కట్టిన సోదరి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 9:** కుటుంబ బంధాలు, సోదర%–%సోదరి అనుబంధం దూరాలను చెరిపేసిన ఉదాహరణగా ఓ సోదరి తన ప్రేమను రాఖీ రూపంలో వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీకి చెందిన సార బాబూలాల్ మనవరాలు, ప్రస్తుతం జార్జియా దేశంలో ఎంబిబిఎస్ చదువుతున్న సార సంజన, రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఇండియాకు చేరుకుంది. శనివారం జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో సంజన తన సోదరులను ఆత్మీయంగా కలుసుకుని, ప్రేమతో రాఖీలు కట్టి పండుగను సంతోషంగా జరుపుకుంది. "రాఖీ కట్టడం కోసం ప్రత్యేకంగా ఇండియాకు రావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ పండుగ మా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుంది" అని సంజన తెలిపింది. తమ చెల్లి రాఖీ కోసం ఇంత దూరం నుంచి రావడం తమ ఆనందానికి అవధులు లేవని సోదరులు పేర్కొన్నారు. ప్రేమతో కట్టిన రాఖీలకు ప్రతిగా విలువైన బహుమతులు, హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు. పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులంతా ఉత్సాహంగా గడిపి, రక్షాబంధన్ పండుగను మరపురానిదిగా చేసుకున్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**చేర్యాల ఆగస్టు09 (ప్రజాజ్యోతి):**చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాసుల ఈశ్వరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జండా ఎగురవేయడమే తమ ఏకైక లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముస్తాల బాల నర్సయ్య, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య, కాసుల శ్రీనివాస్, అవుచెర్ల కిషోర్, పోతుగంటి యాదగిరి, పాక సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై మంత్రి ఆరా

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ





**ప్రజా జ్యోతి రేగోడు:( ఆగస్టు 9 2025)** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాఖీ సంబరాల్లో మంత్రి దామోదర్ రాదా నరసింహం పాల్గొన్నారు. మహిళా కార్యకర్తలు చిన్నారులతో రాఖీలు కట్టించుకొని స్వీట్లు తిన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మండలంలో అర్హులైన వారి జాబితాను రెండో విడతకు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసి యాదగిరి, కో ఆప్షన్ చోటు మియా, మన్నె విజయభాస్కర్, శ్యామ్ రావు కులకర్ణి, మన్నె నరేందర్, ఫాజిల్, నాల్ చెరువు రాధాకిషన్, పోలీస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో ఘనంగా రక్షాబంధన్ సంబరాలు





**నంగునూరు( ప్రజా జ్యోతి )** నంగునూరు మండలం కేంద్రంలో ఘనంగారక్షా బంధన్' తోబుట్టువులకు పవిత్రమైన పండుగ. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు. 'రాఖీ' పండుగ శ్రావణ మాసంలో జరుపుకుంటారు సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు. రాఖీ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి జరుపుకుంటారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలంతా శనివారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు అనురాగానికి, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలపరుస్తోంది. సోదరీమణులు తమ అన్నల చేతికి రాఖీ కట్టి, వారి రక్షణకు సంకల్పం కోరుతూ పరస్పర ప్రేమను పంచుకుంటున్నారు.

శ్రీరామ స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ

# గోడ కూలి ఒక్కరు బుద్ధి మరొకరికి గాయాలు

- మనోహరాబాద్‌కు చెందిన తమ్మి రెడ్డి బాల్ రెడ్డి మృతి చెందదు వయసు (45 )







**మనోహరాబాద్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి)** పరిశ్రమలో వాటర్ ట్యాంక్ గోడ కూలీ ఒకరు మృతి చెందగా మరొకరి కి గాయాలు అయిన ఘటన మనోహరబాద్ మండల పరిధిలోని శనివారం,శ్రీరామ స్పిన్నింగ్ మిల్ పరిశ్రమలో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం మనోహరబాద్ గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి బాల్ రెడ్డి (45 ) అనే వ్యక్తి కల్లకల్ గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ గానుగు రవి కాలు విరిగిందని ఇద్దరు వాటర్ ట్యాంక్ దగ్గర నీరు పడుతుండగా గోడ కూలీ మీద పడడంతో గుర్తు పట్టలేని స్థితిలో బాల్ రెడ్డి చనిపోగా ఇంకో వ్యక్తి కి కళ్ళకల్, గానుగు రవి కాలు విరిగి గాయాలు అయ్యాయి.ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంబంధిత పరిశ్రమపై చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అనుబంధాలకు రక్ష ఆత్మీయతను పెంచే గొప్ప పండుగ రాఖీ

- మానవ సంబంధాలను ఏకం చేస్తే గొప్ప పండుగ రాఖీ - మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**రాయపోల్, ఆగస్టు 09 ప్రజా జ్యోతి:** రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో పర్యటించగా పలువురు ఆడపడుచులు ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్‌కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూసోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని అన్నారు.సోదరుడు, సోదరి మధ్యలో ఉన్న ప్రేమ, బాధ్యత అనుబంధాన్ని సూచించే గొప్ప పండుగే రాఖీ అని అన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తుకు వస్తుందన్నారు. బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు.అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పండుగ ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకుంటారని గుర్తు చేశారు. రాఖీ పండుగ వేడుకలు సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తాజా మాజీ ఉపసర్పంచ్ సత్తవ్వ ,చింతకింది శ్యామల, చెప్యల సంతోష ,చీరాల వెంకటవ్వ ,చింతకింది అక్షయ, బైండ్ల లక్ష్మి ,కాసుల వినోద ,పూసల భాగ్యశ్రీ ,నరసవ్వ, దుడుక వరలక్ష్మి ,ఉమ్మడి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్ ,చెప్యల స్వామి, అనిల్ ,మహేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ క్యాంప్ ఆఫీసులోరాఖీ సంబరాలు



**సిద్దిపేట (ప్రజా జ్యోతి)** సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో రాఖీ పౌర్ణమి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఉసిద్దిపేట నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా హరికృష్ణ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని, మహిళలను అభివృద్ధి చెందించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకు వస్తున్న పథకాలను హరికృష్ణ ఆధ్వర్యంలో అందరికీ అందేలా చూస్తామని అన్నారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అక్కా తమ్ముళ్ల,అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అని పేర్కొన్నారు ఈ రాఖి పౌర్ణమి పర్వ దినాన్ని ప్రతి ఇంటా ఆనందంగా జరుపు కోవాలని ఆకాక్షించారు గత ప్రభుత్వంలో మహిళలకు సాముచిత స్థానం దక్కలేదని తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా ప్రభుత్వ పథకాలు మహిళల పేరు మీదనే అమలు చేస్తుందాన్నారు మహిళా నాయకురాళ్లకు మంత్రి పదవులతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రభుత్వం తీసుకు వచ్చిందని మహిళల కు తగిన గుర్తింపు గౌరవం కాంగ్రెస్ పార్టీ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, 31 వార్డు ఇంచార్జి పయ్యావుల సందీప్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అజమాత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు ఉప్పెరెట్ల సంతోష, మంద వనజ, పద్మ, భవాని, రేణుక, కవి, సన, బిజాని పాల్గొన్నారు

# చిన్ననాటి స్నేహితులు ఆర్థికసహాయం



**నంగునూరు (ప్రజాజ్యోతి)** నంగునూరు మండలంలో చిన్ననాటి స్నేహితులు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నంగునూరు మండలం మగ్గంపూర్ గ్రామానికి చెందిన అమ్ముల కనకయ్య ఆర్వీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 4న గుండెపోటుతో మరణించగా శుక్రవారం ఆయన అల్లుడైన ప్రవీణ్ 2011-12 పదవ తరగతి స్నేహితులు వారి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అంతేకాకుండా వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయంగా నిలుస్తామని అన్నారు.

# అవినీతికి పాల్పడింది బీఆర్ఎస్ నాయకులే

- కాంగ్రెస్ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్




**సిద్ధిపేట( ప్రజా జ్యోతి )** దుబ్బాక ఎమ్మెల్యే మాటలే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేకుంటే తస్మాత్ జాగ్రత్త సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ హెచ్చరించారు. సిద్ధిపేట లోని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలసదనంలో రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థుల చేత రాఖీ కట్టించుకున్నారు. యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గయాజుద్దీన్ ఎగ్జామ్ ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియాజేశారు. దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి మైకు దొరికింది అంటే చాలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు అని అన్నారు. ఆయన మాటలు చూస్తుంటే ఆయన వయసులో ఎదిగాడు కానీ బుద్ధి మాత్రం రాలేదు అని అన్నారు. మంత్రులు దామోదర రాజనరసింహ వివేక్ వెంకటస్వామి జగ్గారెడ్డి విమర్శించే స్థాయి నీకు లేదు అని నీ హోదాకు తగ్గట్లు మాట్లాడితే బాగుంటుంది అన్నారు. దుబ్బాకలో నీ బతుకు చరిత్ర ఎందో అందరికీ తెలుసు అన్నారు. పర్సంటేజీలు, అవినీతికి పాల్పడింది బీఆర్ఎస్ నాయకులే అన్నారు. మీరు చేసిన అవినీతి వల్లే రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఇలా మారింది అని అన్నారు. పైగా మేమేదో 10 సంత్సరాలు ఉద్ధరించాం అని గొప్పలు చేప్పుకుంటున్నారు అని 10 సంవత్సరాలు ప్రజలు అధికారం ఇస్తే ప్రజల ఆశలను వారి నమ్మకాన్ని వమ్ము చేశారు అని అన్నారు. అలాంటి మీరు మా కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలి అని అన్నారు. మంత్రులపై అసత్య ఆరోపణలు చేసిన నువ్వు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని లేకపోతే తగిన గుణపాఠం చెప్తాం అని అన్నారు. రెండు మూడు రోజుల్లో ఆరోపణలు చేసిన మంత్రులు నాయకులకు సారీ చెప్పకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. నువ్వు సిద్దిపేటకు ఎప్పుడు వచ్చిన నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం అని జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు గాయాజుద్దీన్ హర్షద్ హుస్సేన్ బాబా వట్టిపల్లి రాజిరెడ్డి ఫయాజ్ జఫర పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో భాగ్యనగర్ కాలనిలో 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**షాద్ నగర్,ఆగష్టు 09(ప్రజాజ్యోతి) :** షాద్ నగర్ భాగ్యనగర్ కాలనీలోని పెద్దమ్మగుడి ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 KVA ట్రాన్స్ఫార్మర్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ–ఈ కాలనీలోని ప్రజలు చాలాకాలంగా తక్కువ వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశాం. ప్రజల సంక్షేమమే మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం,అని పేర్కొన్నారు. తరువాత కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఈ వినోద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, జమాల్పూర్ చందూలాల్ , తంగేడాపల్లి శంకర్, కత్తి చంద్రశేఖర్, మేకల వెంకటేష్, ఖదీర్, కట్ట వెంకటేష్ గౌడ్, భూషం నరేష్, విశ్వర్ధన్ రెడ్డి, గోదా మాధవులు, రాజమణి జగదీష్, రాజమోని రాజు, మోనప్ప, వాసు, శ్రీధర్ వర్మ, యాదయ్య, మధు, అశోక్, బచ్చల నరేష్, యూసఫ్, ఇబ్రహీం, మంగ మధు, మంగ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలు నెరవేర్చే ప్రజా నాయకుడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు

: బిఆర్ఎస్ మహిళా విభాగం....



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 9(ప్రజా జ్యోతి) :** సోదర,సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళమానులందరికీ, మా మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

## పేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన బెల్కటూరు గ్రామస్తులు



**తాండూర్ ఆగష్టు 9 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నర్సమ్మ కూతురు వెంకటలక్ష్మి వివాహానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనవంతు ఆర్థిక సహాయంగా రూ 10వేల రూపాయలు అందించానని చెప్పారు. వెంకటలక్ష్మి వివాహం అనంతరం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కల్యాణ లక్ష్మి డబ్బులు సకాలంలో అందించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని గుర్తు చేశారు. ఎవరు కూడా దిగులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, పలువురు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

– మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
– ఆయన నివాసానికి వెళ్లి రాఖీలు కట్టిన సోదరీమణులు





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శనివారం బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలు, పార్టీ కుటుంబ సభ్యులు తో పాటు బ్రహ్మ కుమారీస్ .. మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకొని ఆయనకు రాఖీలు కట్టి అందరు రాఖి పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. డాక్టర్ మెతుకు ఆనంద్ కి ఆయన నివాసంలో సోదరీమణులు అనంతమ్మ, సత్యమ్మ లు రాఖీలు కట్టగా తన కుమారుడు వైభవ్ ఆనంద్ కు కూతురు వినూత్న ఆనంద్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం తగ్గించాలి






– విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చాలి
– విద్య హక్కు చట్టాన్ని ప్రతిష్ట పరచాలి
– ఆల్ ఇండియా ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 09(ప్రజా జ్యోతి) :** సీపీస్ రద్దు చేసి ఓపియస్ రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం విద్యా రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను సాధించేలా వ్యవహరిస్తుందని, కేంద్రంపెత్తనం తగ్గించవలసిన అవసరం ఉందని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటరత్నం అన్నారు. విద్యార్థి స్థాయి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవర్చెల పాఠ్యాంశాలు రూపొందించాలని విద్య హక్కు చట్టం 2009ను కచ్చితంగా అమలు చేస్తూ 18 సంవత్సరాల వరకు పొడిగించవలసిన అవసరం ఉందని పశ్చిమబెంగాల్లోని కలకత్తా నగరంలో శనివారం మహాజాతి సదన్ లో ఆల్ ఇండియా ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య ను కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాగుకొని తమ విధానాలను అమలు పరిచేలా యన్ ఇ పి 2020 ని రూపొందించిందని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని వదిలి మూఢనమ్మకాలను ప్రోత్సహించేలా ఉందని, సి పి యస్ రద్దు కొరకు, ఓపియస్, అమలు చేసేలా,2020 రద్దు చేసేలా, విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేయడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. విద్యాహక్కు చట్టాని 18 సంవత్సరాల వయస్సు వరకు విద్యార్థులకు అమలు పరిచి నాణ్యమైన పోషకాలు ఉండే మధ్యాహ్న భోజనం, ఎస్సీ, ఎస్టీ. ఓబీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పెంచేలా, పిల్లల ఫీజుల భారం తగ్గించేలా వత్తిడి పెంచవలిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో దేశంలోని 12 రాష్ట్రాల ప్రతినిధులు రాష్ట్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

తాడిబోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్,చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ. ప్యాప్సిమియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ అబ్రహం లింకన్ (అంకాలజిస్టు), డాక్టర్ షమీర్(కౌ డెంటల్) తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ,ధ్యానము,నడక,కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు,గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు,పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి,వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్,హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో వృద్ధులు,పిల్లలకు 90 మందికి వైద్యసేవఅందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## ఒరాకిల్ ఏఐ కొత్త సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత eAppSys హైదరాబాద్ వర్క్‌ఫోర్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ విస్తరణ

తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయాన్ని ప్రారంభించారు





**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** eAppSys విస్తరణతో హైదరాబాద్ ప్రపంచ సాంకేతిక ఇన్నోవేషన్ కేంద్రంగా ఉన్న స్థానం మరింత బలపడింది, అని డి. శ్రీధర్ బాబు, ఐటీ, ఈ & సీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం, eAppSys విస్తరించిన గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభిస్తూ అన్నారు. సర్వీస్ ఆధారిత కంపెనీలను నడపడం తేలిక, కానీ ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలు ఎక్కువ సవాళ్లు ఎదుర్కొంటాయి. హైదరాబాద్ టెక్ హబ్‌గా పెరుగుతున్న గుర్తింపు ప్రశంసనీయం. సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఎగుమతుల్లో తెలంగాణను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధస్సు సాంకేతికత, పరిపాలనపై వేగంగా చూపుతున్న ప్రభావాన్ని ప్రస్తావిస్తూ, విద్యార్థులు వృత్తి నిపుణుల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందించే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.గతంలో మూడు మాత్రమే ఉన్న యూనికార్న్లు ఇప్పుడు హైదరాబాద్‌లో 30–40కి పెరిగాయని,400 సీట్లు ఉన్న ఈ కొత్త కార్యాలయం సామర్థ్యం భవిష్యత్తులో 4–6 రెట్లు పెరిగి రాష్ట్రం, నగరానికి మరింత గుర్తింపును తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.యూకే ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ గ్లోబల్ ఒరాకిల్ భాగస్వామి,ఐటీ సేవల సంస్థ, హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని వచ్చే రెండు సంవత్సరాల్లో 500 మందికి పైగా పెంచాలని ప్రణాళికలు ప్రకటించింది.ఈ విస్తరణలో భాగంగా అత్యాధునిక 400 సీట్ల సామర్థ్యంతో కూడిన కొత్త సౌకర్యాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌లో జోడించడం ద్వారా, హైదరాబాద్‌ను ఒరాకిల్ క్లౌడ్, ఇ ఆర్ పి, ఏఐ ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసులకు వ్యూహాత్మక కేంద్రంగా మరింత బలపరిచింది. కోలాబొరేటివ్ ఇన్నోవేషన్ పాడ్స్, సెక్యూర్ డెలివరీ జోన్స్, హైబ్రిడ్ వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కూడిన ఈ కొత్త సెంటర్, ఏపీఏసీ, ఈఎంఈఏ, నార్త్ అమెరికా ప్రాంతాల కస్టమర్లకు eAppSys అధిక నాణ్యత,విస్తృతమైన భవిష్యత్తుకు సిద్ధమైన సొల్యూషన్లను అందించే సామర్థ్యాన్ని పెంచుతుంది.ఈ ఇన్నోవేషన్ సెంటర్ మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి.ఇది మాకు గ్లోబల్ కస్టమర్లకు మరింత సమర్థవంతంగా మద్దతు ఇవ్వడమే కాకుండా, కొత్త సాంకేతికతలలో మార్పును నడిపే స్థితిని కల్పిస్తుంది, అని ప్రవీణ్ రెడ్డి బద్దం,ఛైర్మన్, eAppSys అన్నారు. ఈ పెట్టుబడి కేవలం పరిమాణం గురించే కాదు అధిక నాణ్యత, చురుకైన, ప్రభావవంతమైన పరిష్కారాలను అందించడమే లక్ష్యం.ప్రపంచ దృష్టితో ఆలోచించి, స్థానికంగా అమలు చేసే భవిష్యత్తు సిద్ధ బృందాన్ని మేము నిర్మిస్తున్నాము,అని సుజాని రెడ్డి బద్దం, డైరెక్టర్ & సిఓఓ, eAppSys అన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు





**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో జన్మదిన సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం తారానగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు.రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, పేద వారికీ అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. శేరిలింగంపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఆటో యూనియన్ మెంబర్స్ కి ఆప్రన్ లను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణి చేశారు.క్రేన్ తో భారీ ఎత్తున గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్ కార్యకర్తలు.

లింగంపల్లి గ్రామ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ విలేజ్ కమిటీ సమక్షంలో శాలువాలతో సత్కరించి, గజమాల వేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, గఫ్ఫూర్, శ్రీకాంత్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమా నుల సమక్షంలో వార్డు పార్క్ చౌరస్తా నుండి మొదలుకుని క్రేన్ తో భారీ గజమాల" వేసి జన్మదిన సందర్భంగా అలంకరించిన వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ వరకు భారీ ఎత్తున ర్యాలీగా తరలివచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లిలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా నేతలు హంగామా చేశారు.డిజె సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ రోడ్లపై డ్యాన్సులు చేశారు. తమ అభిమాన నాయకుడి బర్తే సందర్భంగా ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. వేదికపై చేరుకున్న రాగం నాగేందర్ యాదవ్ ని పలువురు సన్మానించారు.స్థానిక శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తదితర డివిజన్ల కార్పొరేటర్లు,స్థానిక నాయకులు, పురప్రముఖులు, శేరిలింగంపల్లి నియజకవర్గం,రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతిఒక్కరూ భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నా జన్మదినం సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ మనసారా కోరుకున్నారు.

## పరిగిలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

– మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి అనిల్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరీమణి అర్చన రెడ్డి



**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గం వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కొప్పుల అనిల్ రెడ్డి కి రాఖీ పండుగ సందర్భంగా వారి సోదరీమణి అర్చన రెడ్డి రాఖీ కట్టారు. అనంతరం పరిగి నియోజకవర్గ ప్రజలు ప్రేమానురాగాలతో, ప్రతి ఒక్కరు సోదరభావం కలిగి ఉండాలని, సంతోషముతో రాఖీ పండగ జరుపుకోవాలని, పరిగి నియోజక వర్గం ప్రజలకు మహేష్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని మర్యాద పూర్వకంగా కలిసిన తాహెర్ అలీ



**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ని దారుస్సలాం లోని అతని కార్యాలయంలో శనివారం పరిగి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ తోపాటు షాలిమార్ ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీర్ తాహెర్ అలీ మాట్లాడుతూ ఎంపీ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారని ప్రజల శ్రేయస్సు కొరకు ఎల్లప్పుడు ముందుండాలని ఎంపీ సూచించినట్లు తెలిపారు.

## రాఖీ పండుగ.. మనసును తాకే ఈ మాటలు విషెస్ చెప్పండి

– ఘనంగా రక్షబంధన్ వేడుకలు



**యాలల్ ఆగస్టు 9 ప్రజాజ్యోతి :** రక్షబంధన్ అనేది ప్రేమను ప్రతిభమించే పండుగ రోజున సోదరీ తన ప్రియమైన సోదరీ చేతికి రాఖి కడుతుంది ఈసారి ఆగస్టు 9 రక్షాబంధన్ జరుపుకుంటున్నారు, ఈ పవిత్రమైన రోజున మీ సోదరి సోదరులకి రాఖీ పండుగ శుభాకాంక్షలు కలిసి పుట్టిన వారు మాత్రమే అన్న చెల్లెలు కాదు ఆప్యాయంగా అన్న చెల్లి అనిపించుకునే ప్రతి ఒక్కరు అన్న చెల్లెలు నా సోదర సోదరీమణులందరికీ హ్యాపీ రక్షా బంధన్ సుఖ దుఖాలను పంచుకోవడానికి ఒక సోదరి ఉండాలి నీకు ఎన్ని కష్టాలు ఏదైనా నేను నీకు అండగా ఉంటాను అని ధైర్యం చెప్పడానికి ఒక సోదరి ఉండాలి నీలాంటి చెల్లి ఉండటం నా అదృష్టం నా ప్రతి తమ సోదరుల చేతులకు రాఖీ కట్టి ఎల్లప్పుడూ ఒకరికొకరు అండగా ఉంటామని చెప్పగానే చెప్తారు కొంతమంది సోదరులు సోదరీమణులు ఏదో ఒక కారణం చేత ఒకరికొకరు దూరంగా ఉండవచ్చు దీని కారణంగా ఒక మొబైల్ ఫోన్ ద్వారా కనెక్ట్ అయి ఉంటారు రక్షబంధన్ అనేది సోదరులు మరియు సోదరుల మధ్య విడదీయరాని ప్రేమకు సింహం ఈ రాఖీ ప్రత్యేక సందర్భంగా శుభాకాంక్షలు మీ సోదరుడు సోదరుని సంతోష పెట్టండి.

## పేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన బెల్కటూరు గ్రామస్తులు



**తాండూర్ ఆగష్టు 9 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నర్సమ్మ కూతురు వెంకటలక్ష్మి వివాహానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనవంతు ఆర్థిక సహాయంగా రూ 10వేల రూపాయలు అందించానని చెప్పారు. వెంకటలక్ష్మి వివాహం అనంతరం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కల్యాణ లక్ష్మి డబ్బులు సకాలంలో అందించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని గుర్తు చేశారు. ఎవరు కూడా దిగులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, పలువురు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 09 (ప్రజాజ్యోతి) :** అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ. తనకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే నమ్మకాన్ని తన సోదరుడు కల్పిస్తాడనే ధీమాతో సోదరి, తన సోదరి ఆశీస్సులు తనపై అన్నివేళలా ఉంటే అన్నింటిలో విజయం సాధిస్తానని బలమైన విశ్వాసం సోదరుడు కలిగి ఉంటాడు. ఇది రాఖీ పండుగకు ఉన్న ప్రత్యేకత. రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో నివసిస్తున్న మహిళలు, యువతులు, విద్యార్థినీలు తమ సోదరుడికి రాఖీ కట్టి స్వీట్లు తినిపించి అతనిపై తనకున్న ఆప్యాయతను తెలియజేశారు. అలాగే వారు కూడా తమ సోదరికి ధన రూపంలో లేదా వస్తు రూపంలో ఏదైనా కానుకను అందజేసి ఆమె ఆశీర్వాదాలు తీసుకున్నారు. హయత్ నగర్ లోని శుభోదయ కాలనీలో దార్ల.అక్షిత అనే చిన్నారి తన సోదరుడు దార్ల. హర్షవర్ధన్ కు రాఖీ కట్టి స్వీట్లు తినిపించింది.ఈ సందర్భంగా ఆ బాలుడు తన సోదరి కాళ్ళకు నమస్కారం చేసి తన సోదరి ఆశీర్వాదం తీసుకున్నాడు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,ఆగస్టు 9, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి బాబాజీ పెల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు





డాక్టర్ సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా.హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా.బ్రిటిష్ మొగలుల కాలంలో భారత ఆలయాలు ధ్వంసం చేయబడ్డాయి.మన చరిత్రను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి.మన మతాన్ని మనం ప్రేమిస్తూ ఇతర మతాలను ఆచారాలను గౌరవించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సదాశివరావు, ప్రకాష్ ,శంకర్, శేఖర్,శాంతపు రావు ,రవీందర్రావు ,వెంకటేశ్వరరావు ,శ్రీకాంత్,గంగ నీలయ్య మహేశ్వర్ రావు, రామ్ శంకర్,గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 9, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణ 17వ వార్డులో 10లక్షలతో , 18వ వార్డులో 10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.రక్షా బంధన్ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి రాఖీ కట్టి శుభా



కాంక్షలు తెలిపిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మెప్మా సిబ్బంది,మహిళలు తదితరులు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, చుక్క నవీన్,ప్రభాత్ సింగ్ ఠాగూర్, డిఈ వరుణ్, ఏఈ అనిల్ మాజీ కౌన్సిలర్ లు,వార్డు నాయకులు, అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది ఏళ్లుగా స్వయంగా రాఖీలు తయారు చేస్తూ, చెట్లకు కడుతున్న జాతీయ పుడమి అవార్డు గ్రహీత చిన్నారి బ్లెస్సి

తన సోదరునికంటే ముందే చెట్లకు కడుతానంటున్న ప్రకృతి ప్రేమికురాలు ప్రాణవాయును అందించే చెట్లే ముఖ్యమంటు రాఖీలు సోదరులకే పరిమితం కాదు చెట్లకు కూడా సైతం అంటూ తండ్రి ప్రకృతి ప్రకాష్ అడుగుజాడలలో నడుస్తున్న కూతురు బ్లెస్సి

కొనరావుపేట: ఆగస్టు.9(ప్రజా జ్యోతి)రాఖీ పండగ వేళ ప్రేమతో చెట్లకు రాఖీలు కట్టింది ప్రకృతి ప్రేమికురాలు బ్లెస్సి ,రాఖీ పండగ వేళ అచిన్నారి పర్యావరణ హితాన్ని చాటింది, ప్రాణవాయువును ఇచ్చే చెట్లకు రాఖీలుకట్టి అనుబంధానికి సరికొత్త నిర్వచనం ఇచ్చింది కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన , ప్రకృతి ప్రకాష్ కూతురు బ్లెస్సి (11) స్వయంగా వంద కాగితపు రాఖీలను తయారుచేసి తన ఇంటిఆవరణంలో తాను నాటిన చెట్లకు ప్రేమతో రాఖీలు కట్టింది, తొమ్మిది సంవత్సరాలుగా రాఖీల ను తయారు చేస్తూ రోడ్డుకు ఇరువైపుల నాటిన హరితహారం చెట్లకు సైతం ఇప్పుడు మరియు గతంలోనూ రాఖీలను కట్టింది, మూడు రోజులుగా అందమైన పేపరు రాఖీలు తరుచేసి రాఖీపౌర్ణమి పర్వదినాన వంద రాఖీలు కట్టింది, గతంలోనూ ఈ చిన్నారి తండ్రితో కలిసి చెట్లక్రింద రాలిన నాలుగు లక్షల విత్తనాలను సేకరించి, మట్టితో విత్తన బంతులను తయారు చేసి తన తండ్రి సాయంతో డ్రోన్ ద్వారా అడవుల్లో వేయించింది,ఈ సందర్భంగా బ్లెస్సి మాట్లాడుతూ రాఖీలు సోదరులకే పరిమితం కాదని, సోదరులతో మనం పుట్టినప్పటినుంచి తన ప్రాణవాయువును ఇస్తూ మనం కాలగర్భంలో కలిసిపోయేంతవరకు కంటికి రెప్పలా కాపాడుతూన్నాయని , చెట్లే మనకు నూరేళ్ళ రక్ష అని రక్ష బంధన్ లో బాగంగా సోదరులతో పాటు చెట్లకు రాఖీలు కట్టాలని ,నా సోదరుని కంటే ముందు చెట్లకే రాఖీలు కడతానని చెట్లు పచ్చగా ఉంటే మన సోదరులతో పాటు మనం పచ్చగా జీవిస్తామని తెలిపారు.



# జీవితం అనే యుద్ధంలో నవ్వుతో, ఓర్పుతో, గమ్యం వైపు!

- ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్
- అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం
- ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం
- ఐపిజిఏ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత

జగిత్యాల, ఆగస్ట్09,ప్రజాజ్యోతి

మనిషి జీవితం అనేది కేవలం పుట్టుకతో మొదలై మరణంతో ముగిసే యాంత్రిక ప్రయాణం కాదు. ఇది అనుభవాల సమాహారం, ఆశయాల సాధన, విలువల పరీక్ష, సంబంధాల సారం, ధైర్యం మరియు సహనానికి ప్రతీక. జీవితం అనేది ఒక పాఠశాల లాంటిది. ప్రతి సంఘటన, ప్రతి మనిషి, ప్రతి కష్టం, ప్రతి సంతోషం మనకు ఏదో ఒకపాఠంనేర్పుతుంది. ఆ పాఠాలను మనం ఎలా గ్రహిస్తామన్నది మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందుకే జీవితం లోని ప్రతి దశలో మనం జాగ్రత్తగా, వివేకంతో, పరిపక్వతతో వ్యవహరించాలి.పదిమందిలో ఉన్నప్పుడు పట్టింపులు మరిచిపోవాలి అన్న మాట సులభంగా అనిపించినా, ఆచరణలో అత్యంత కఠినం. మనం గౌరవస్థానంలో ఉన్నప్పుడు, మనసులో అహంకారం, ప్రదర్శన, ప్రాధాన్యతకు తగినంత ప్రలోభాలు కలుగుతాయి. కానీ ఆ సమయంలో మన వినయం కోల్పోతే, మన కృషితో సంపాదించిన గౌరవం క్షణాల్లో కూలిపోతుంది. వినయం అనేది మనిషి అందం, అది ఉన్నవాడి సమక్షంలో అందరికీ సౌకర్యం, స్నేహపూర్వకత కలుగుతుంది. సమాజంలో పెద్ద, చిన్న, ధనిక, పేద అనే తేడా లేకుండా అందరినీ సమానంగా గౌరవించగలిగినవాడే నిజమైన నాయకుడు.

నలుగురిలో ఉన్నప్పుడు నవ్వడం నేర్చుకోవాలి. నవ్వు అనేది మానసిక ఆరోగ్యానికి, మానవ సంబంధాల బలపాటుకు మూలం. ఒక సహజమైన నవ్వు హృదయ ద్వారాలను తెరుస్తుంది, పరస్పర అవగాహనను పెంచుతుంది, విభేదాలను కరిగిస్తుంది. కానీ ఈ నవ్వు కృత్రిమం కాకూడదు. మనసులో ద్వేషం, అహంకారం, అసూయ ఉండి, ముఖంలో నవ్వు ఉంచితే అది మోసం అవుతుంది. నిజమైన నవ్వు మన లోపలి సంతోషం, ప్రశాంతత ప్రతిబింబం కావాలి.

అయినవాళ్ళందరితో ఆనందాన్ని పంచుకోవడం ఒక సామాజిక బాధ్యత. సంతోషం అనేది పంచుకున్నప్పుడు పెరుగుతుంది, కానీ దాన్ని మనసులో దాచుకుంటే అది క్రమంగా విలువ కోల్పోతుంది. ఒకరి సంతోషం మరొకరికి ప్రేరణగా మారుతుంది. పండుగలు, వేడుకలు, విజయాలు ఇవన్నీ మనం కలిసి జరుపుకోవడానికి ఉన్న సందర్భాలు. సమాజంలో ఐక్యత, అనురాగం పెరగాలంటే మనం ఒకరి సంతోషంలో మరొకరం భాగస్వామ్యం కావాలి.

కష్టాల్లో ఉన్నప్పుడు కన్నీళ్లను ఓర్చుకోవడం గొప్ప ధైర్యం. కష్టాలు ఎవరినీ వదిలిపెట్టవు. అవి మన సహనాన్ని, మానసిక బలాన్ని పరీక్షిస్తాయి. అలాంటి సమయంలో బాహ్యంగా



బలహీనత చూపకపోవడం, లోపల ధైర్యాన్ని పెంచుకోవడం అత్యంత ముఖ్యం. కన్నీళ్లు రావడం సహజం, కానీ వాటిని పరిస్థితిని మార్చలేని స్థితిలో వృధా చేయకుండా, పరిష్కారం కోసం ఉపయోగపడే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలి.

చేస్తున్నది తప్పు అని మనకు తెలుసు కాబట్టి అలవాటు మార్చుకోవడం మన వికాసానికి తొలి అడుగు. మానవ జీవితం అనేది మార్పుల పునాది మీద నిలబడింది. మనలోని చెడు అలవాట్లను విడిచిపెట్టి, మంచివాటిని అలవర్చుకోవడం ఆత్మవికాసానికి మార్గం. మార్పు భయపెట్టవచ్చు, కానీ అది మనకు కొత్త అవకాశాలను తెస్తుంది.

గతం చేసిన గాయాలను మర్చిపోవడం మనసుకు విముక్తి ఇస్తుంది. మనపై ఎవరు చేసిన అన్యాయం, అవమానం, మోసం ఇవన్నీ మన జ్ఞాపకాలలో ఉంచుకుంటే మన జీవితం ముందుకు సాగదు. గతం భారాన్ని మోస్తూ ప్రస్తుతాన్ని జీవించడం అంటే భవిష్యత్తును త్యాగం చేయడం వంటిది. కాబట్టి గతాన్ని వదలి, వర్తమానాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తు గమ్యానికి పయనించాలి.

ముందున్న గమ్యాన్ని చేరుకోవడం జీవిత ధర్మం. గమ్యం లేకుండా మనిషి జీవితం అనాధి నౌక లాంటిది. మన లక్ష్యం స్పష్టంగా ఉండాలి, దానికి తగిన మార్గం, కృషి, పట్టుదల ఉండాలి. ఆ ప్రయాణంలో అడ్డంకులు వస్తాయి, కానీ వాటిని అధిగమించగలిగితేనే గమ్యం చేరతాం. జీవితం ఒక యుద్ధం కానీ అది ఇతరులను జయించడానికి కాదు, మనలోని బలహీనతలను, చెడు అలవాట్లను, నెగిటివ్ ఆలోచనలను జయించడానికి. ఈ యుద్ధానికి ఆయుధాలు వినయం, సహనం, దయ, ధైర్యం, పట్టుదల. ఈ విలువలతో నడిచే జీవితమే నిజమైన విజయాన్ని ఇస్తుంది. మనసుకు శాంతి, హృదయానికి ఆనందం, సమాజానికి మేలు ఇవే మన గెలుపు పతకాలు.

# ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

**స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన స్వాతంత్ర్య పోరాటం వల్లే ఈనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం**

**అలాంటి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నందుకు నిరంతరం గర్వపడతాం**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 09, (ప్రజాజ్యోతి)

స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని ఉపయోగించుకోవాలని బ్రిటన్ భావించిందని భారత దేశానికి స్వాతంత్ర్యం ఇస్తేనే యుద్ధానికి మద్దతు ఇవ్వాలని భారతీయులు భావించారని ఇందుకు బ్రిటన్ అంగీకరించలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.భారతీయులను ఒప్పించి యుద్ధంలో దించుటకు సర్ స్రాఫర్డ్ క్రిప్స్ అనే మంత్రిని బ్రిటన్ భారత్ కు పంపించడం జరిగిందని గవర్నర్ జనరల్ కౌన్సిల్ లో రక్షణ సభ్యునిగా భారతీయుడ్ని నియమించాలనే భారత్ ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించక పోవడం వల్ల దౌత్యం విఫలమైందని 1942 ఆగష్టు 8న బొంబాయిలోని వార్ధాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై బ్రిటిష్ పాలన అంతమవ్వాలని క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించడం జరిగిందని నరేందర్ రెడ్డి అన్నారు.ఆగష్టు 9న ఎన్నో నిర్బంధాల మధ్య క్విట్ ఇండియా ఉద్యమం విజయవంతం అయిందని కానీ ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారని మరెందరినో జైళ్ళల్లో బంధింపబడ్డారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు.ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమం మొత్తం గాంధీ,నెహ్రూ తో పాటు ఎందరో మహానుభావులు కాంగ్రెస్ జండా పట్టుకొని పోరాటం చేశారని అటువంటి కాంగ్రెస్ పార్టీ జండా మోయడాన్ని నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా గర్వపడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,రవీందర్




గౌడ్,మేరాజ్,అష్రఫ్,సుదర్శన్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,జ్యోతిరెడ్డి,మాసూమ్ ఖాన్,యనమల మంజుల,హసీనా, సాయిరాం,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## బాలసదనంలో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**బాలికలు, శిశువులకు కొత్త దుస్తులు అందజేత**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 09,(ప్రజాజ్యోతి)

కరీంనగర్ బాలసదనంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. బాల సదనం బాలికలతో మమేకమై వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కు మిఠాయి తినిపించారు.అనంతరం బాలసదనంలోని 16 మంది బాలికలకు, శిశు గృహాలో పెరుగుతున్న 9 మంది శిశువులకు సుమారు 100 కొత్త దుస్తులు అందజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన మేరకు కుట్టు మిషన్ శిక్షణ పొందిన కొంత మంది బాలసదనం, శిశు గృహ పిల్లల నుండి కొలతలు తీసుకుని ఈ దుస్తులు కుట్టించి ఇచ్చారు. ఈ దుస్తులను రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లలకు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని పిల్లలంతా ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఉన్నత విద్య



అభ్యసించాలని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని బాలికలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డిసిపిఓ పర్వీన్, సూపరింటెండెంట్ సంతోషిని, శిశు గృహ మేనేజర్ తేజస్విని, ఉపాధ్యాయుడు మల్లయ్య పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు చేసిన మహిళ ఆచూకీ లభ్యం

కోనరావుపేట: ఆగస్టు.9(ప్రజా జ్యోతి)

గత రెండు రోజుల క్రితం మిస్సింగ్ అయిన మహిళ ఆచూకీ లభ్యం వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం నిజామాబాదు గ్రామానికి చెందిన పులి లక్ష్మి(55) గత కొన్ని రోజులుగా మానసిక స్థితి సరిగా లేక బాధపడుతూ ఈనెల 7 న మధ్యాహ్న%శీ% ఒంటి గంట నుండి రాత్రి 8 గంటల మధ్య ఇంటి నుండి వెళ్లిపోవడంతో లక్ష్మి కొడుకు పులి ప్రశాంత్ 8 న కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేయగా, పోలీసులు లక్ష్మి కుటుంబ సభ్యుల సహాయంతో ఆమె ఆచూకీ కోసం వెతకగా ఈ రోజున కనగర్తి నుండి మల్కపేట పోయే దారిలో చెట్ల చాటున మతి స్థిమితం లేకుండా కనిపించగా ఆమెని పట్టుకొని వారి కుటుంబ సభ్యులకి అప్పగించారు మిస్సింగ్ కేసు ఛేదించడం లో ఆక్టివ్ గా పని చేసిన కానిస్టేబుల్ నాగరాజును కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి అభినందించారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్ర పూజలు

**-శనివారం, శ్రవణ నక్షత్రం ఈ అరుదైన పర్వదినం**

జగిత్యాల టౌన్, ఆగస్ట్ 09,(ప్రజాజ్యోతి)

శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మదినం–ఒక అద్భుతమైన పర్వదినం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులందరికీ ఒక



ముఖ్యమైన పర్వదినం. శ్రావణ మాసం, శ్రావణ పౌర్ణమి, శనివారం శ్రవణా నక్షత్రం ఈ శుభ ఘడియలన్నీ ఒకే రోజు అంటే 2025 ఆగస్టు 9శనివారం నాడు కలిసి రావడం చాలా అరుదైన విశేషమైన సంఘటన.ఈ పవిత్రమైన రోజున భక్తులు ఉదయం కూరగాయ ల మార్కెట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు భక్తులు తమతో తెచ్చుకున్న తులసిని స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన తులసిని స్వామి వారికి సమర్పించి భక్తిని చాటుకున్నారు.

## జఘనంగా బిఆర్ఎస్ నేత చీటి నర్సింగ రావు జన్మదిన వేడుకలు..

**ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్..**

**వృద్ధులకు పండ్లు పంపిణీ,సంపూర్ణ భోజనం**

తంగళ్ళపల్లి, ఆగస్టు 9: (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామం లోని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో తెలంగాణ ఉద్యమ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ



నర్సింగ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో,సిరిసిల్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకుడు చీటీ నర్సింగ రావు అన్నారు,నిండు,నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో నరసింగరావు రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు, ఏ సమయంలోనైనా ఆపద ఉంది అంటే ముందుండే నాయకుడు నర్సింగరావు అన్నారు, ఏ పదవి ఆశించకుండా ప్రజల మధ్య ఉండే నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ సర్పంచ్ ల జిల్లా ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు వలకొండ వేణు గోపాల్ రావు, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు,మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సురభి నవీన్ రావు, గుగ్గిళ్ళ అంజయ్య,సిలివేరి నరసయ్య,మోతే మహేష్,నందగిరి భాస్కర్,బండి జగన్,సిలివేరీ చిరంజీవి,అమర్ రావు,గుండు ప్రేమ్ కుమార్, చక్రపాణి,అనిల్ గౌడ్,ఆఫ్రోజ్, మహేష్,కనకరాజు, తదితరులు పాల్గొన్నారు..

## సోదర భావంతో మంత్రికి రాఖీలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హెూదాల్లో ఉన్న మహిళలు,గృహిణులు రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార





శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు.మీరు మా సోదరుడు మాత్రమే కాదు మా కుటుంబానికి అండ అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు.మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుభకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.

## కొమరంభీం విగ్రహ ఆవిష్కరణ

### విగ్రహ ఆవిష్కరణ చేసిన పొదెం వీరయ్య

చర్ల , ఆగష్టు 09:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సావం సందర్భగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేశవాపురం గ్రామ కూడలి వద్ద



ఆదివాసీ జండాను ఆవిష్కరించి సభ నిర్వహించారు. అనంతరం చర్ల రాళ్లగూడెం గ్రామంలో ఆదివాసీ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుబ్బంపేట గ్రామంలో ఆదివాసీ పతాకం ఆవిష్కరణతో పాటు సుబ్బంపేటలోని కొమరం భీమ్ విగ్రహాన్ని పొదెం వీరయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆదివాసీ సమాజం పొదెం వీరయ్య కు ఘనస్వాగతం పలుకుతూ "జై ఆదివాసీ" నినాదాలతో , "పొదెం నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ ఉత్సాహంగా నినదించారు. వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసి సమాజానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా విద్య, వైద్యం ఇతర రంగాల్లో పురోగతి సాధించడం అవసరమని సూచించారు. మన హక్కుల కై మనం పోరాడి సాధించుకున్న చారిత్రాత్మక దినం ఇది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ హక్కులను వినియోగించుకొని లభించే అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకులు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాత్రికేయులు ,తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం

ఇల్లందు, ఆగస్ట్ 9, ప్రజాజ్యోతి:

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద గల కొమరం భీం విగ్రహానికి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్య సంజీవ్ నాయక్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతాల కోసం, తన జాతీ కోసం దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలను అర్పించిన ఘనత కొమురం



భీమ్ కే దక్కుతుందన్నారు. జల్-జంగిల్-జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. రంగనాథ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ నబి, పరుచూరి వెంకటేశ్వర్లు, వసంత్, జబ్బార్, ఎర్రబెల్లి కృష్ణయ్య, పాలడుగు రాజశేఖర్, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, ఇమ్రాన్, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్, చిన్నారి, ఉపేందర్, పరికిపల్లి రవి, గడ్డి శ్రీనివాస్, బజారు సత్యనారాయణ, ఈదుల ముత్తయ్య, దేరంగుల పోశం, కిషన్ పాసి, జనార్దన్ రెడ్డి, బొప్పి భాగ్య, రాజ్ కుమార్, రాంలాల్ పాసి, నారాయణమ్మ, మదర్ బి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి
- ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు,ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్,క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో





సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు,యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16,17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని,ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్,ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి%డ%ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇరిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు,రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల పరిస్థితి దుర్భరం

ఇల్లందు, ఆగస్ట్ 9, ప్రజాజ్యోతి:

ప్రపంచంలోనే ఆదివాసుల పరిస్థితి దుర్భరంగా ఉందని ఆదివాసి జెఏసి జిల్లా నాయకులు పెండేకట్ల యాకయ్య దొర, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలు పూర్తిగా విద్య, వైద్యం సదుపాయం అందుబాటులో లేక ఎంతోమంది నిరాశ్రయులు అవుతున్నారన్నారు. ప్రధానంగా ఆదివాసీలు పోడుభూముల సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొమరంభీమ్ పెద్ద విగ్రహం, మ్యూజియం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, ఐఏఎస్, ఐపిఎస్ చదువుల కోసం జిల్లా కేంద్రాలలో స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా విద్యా, వైద్యం అందుబాటులో లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. చదువుకునే ఆర్థిక స్తోమత లేక చదువుకోలేని పరిస్థితిలో చదువు నిష్పత్తి పడిపోతుందని, వైద్యం అందని పరిస్థితిలో గర్భిణీ స్త్రీలకు



కూడా ఎటువంటి రహదారి సౌకర్యం లేక చప్టలలో తీసుకొని కాడే కట్టుకొని పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు 2005కు ముందు సాగు చేసుకుంటున్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కొని ట్రెన్చ్ కొట్టి ఆదివాసులకు భూములు మీద హక్కు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. పోడు వ్యవసాయంపై ఆధారపడిన ఆదివాసులకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఏటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తి భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి ఆరెం రవికుమార్, ఉపాధ్యాయులు కల్తి రామకృష్ణ, మైపతి గణేష్, ఊకే పగడయ్య, కల్తీ రాంబాబు, గలిగె రాంబాబు, బోర్ర రాంబాబు, ఆదివాసి సంఘ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

దమ్మపేట , ఆగస్టు 9, ప్రజాజ్యోతి :

దమ్మపేట మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా అశ్వారావుపేట సీఐ నాగరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వాసం రాణి శ్రీను, పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు. అనంతరం మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మన పూర్వికులు మన ఆదివాసి ఐక్యత కోసం ఎంతో పాటుపడ్డారని,అందువల్లనే నేడు మన ఆదివాసీ బిడ్డలు అన్నీ రంగాలలో ముందు ఉన్నారని తెలియజేశారు. ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, రావుల శ్రీనివాసరావు, బండారు సూర్యనారాయణ, తంబళ్ల రవి, వాడే వీరాస్వామి మాట్లాడుతూలు జీ వో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలనీ, 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి దినోత్సవం రోజున సెలవు ప్రకటించాలని, కొయ్యల అచ్చుతరావు. ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు కుంజా



ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఏం పి పి సోయం ప్రసాద్, మాజీ జేడ్ పి టి సి సున్నం నాగమణి, ఏ ఏం సి వైస్ ఛైర్మెన్ చినబాబు,సోయం వీరభద్రం,సున్నం శ్రీను,పర్సిక మారేష్, తాళ్ళ దుర్గయ్య, ఆళ్ళ జంగం,తాటి చందర్ రావు, గుళ్ల రాంబాబు, అప్పిరెడ్డి వెంకన్న బాబు,చాప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా రక్ష బంధన్

సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లందు, ఆగస్ట్ 9, ప్రజాజ్యోతి:

అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ల అనురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, సూర్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు



## చికెన్ సెంటర్ లో దొంగల భీభత్సం

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక వీడియోస్ కాలనీ గట్టయ్య సెంటర్ టిడిపి ఆఫీస్ దగ్గర గల హారిక చికెన్ సెంటర్ షాప్ నందు దొంగల బీభత్సం



సృష్టించారు అర్ధరాత్రి సమయంలో వెనుక నుంచి కడ్డీలను తొలగించి షాపు లోకి చొరబడి దొంగతనం చేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించారు. 60 వేల నగదు తో పాటు సెల్ ఫోన్లు దొంగలించబడ్డాయి. ఇదే విషయంపై ఉదయాన్నే యజమాని నరేష్ సీసీ కెమెరాలలో చూడగా తలకు లుంగీ చుట్టుకుని ముఖం కనపడకుండా చాక చక్యంగా దొంగతనం చేసినట్లు గమనించి స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నామని యజమాని నరేష్

## సమస్యలు లేని సత్తుపల్లి గా తీర్చిదిద్దుతా... ఎమ్మెల్యే రాగమయి.

### పార్టీలతో సంబంధం లేకుండా అర్హు లందరికీ సంక్షేమ పథకాలు.

సత్తుపల్లి ఆగస్టు09(ప్రజా జ్యోతి).

ప్రజల కష్టసుఖాలలో వారికి అండగా ఉంటూ,ప్రజల వద్దకే ప్రజా పాలన అందిస్తానని, సమస్యలు లేని సత్తుపల్లిగా తీర్చిదిద్దుతానని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో సంబంధిత అధికారులతో కలిసి వార్డ్ అంతా కలియ తిరిగారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పలకరిస్తూ ఎలా ఉన్నారు,ఏమైనా ఇబ్బంది ఉంద, ఫ్రీ కరెంటు వస్తుందా, 500 కి గ్యాస్ ఇస్తున్నారా, అంటూ ఆత్మీయ పలకరింపుతో ఉదయం ప్రజా పాలన ప్రారంభించారు. ఎవరైనా ఏదైనా సమస్య చెప్తే అప్పటికప్పుడే అధికారులతోటి మాట్లాడి



సమస్యను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా మార్నింగ్ వాక్ చేశారు. చరిత్రలో ఇప్పటి ఎవరు చేయని విధంగా ఇంటి వద్దకు వచ్చి ఒక శాసన సభ్యురాలుగా గర్వపడకుండా మీకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడగటం 4వ ప్రజలకు ఆశ్చర్యపోయారు. బీటీ రోడ్లు,సైడ్ డ్రైన్స్ ,పరిశుభ్రత గురించి తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని, ఎవ్వరికి ఏ సమస్య లేకుండా అందరికీ అండగా ఉంటూ ప్రతి ఒక్కరిని పార్టీతో సంబంధం లేకుండా కలుపుకు పోతామని, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి,బిల్లులు ఎంతవరకు వచ్చాయి ఎవరైనా అధికారులు ఇబ్బంది పెడుతున్నారా ఏ సమస్య ఉన్నా ప్రజాప్రతినిధులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోండి అని హామీ ఇచ్చారు. శాసన సభ్యురాలు తమ ఇంటి ముందుకు రావడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలియజేసి,మరి కొందరు రాఖీలు కట్టించుకొని ఆమెను ఘనంగా సత్కరించి,ఇలాంటి ఎమ్మెల్యే మాకు మళ్ళీ కావాలి అని మద్దతు సంపూర్ణంగా అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, యూనిస్,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, షరీఫ్ ,ఆంగోతు రామారావు, దూదిపాల రాంబాబు, నీరుడు రాజేష్,మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల విరివిగా పాల్గొన్నారు..

## మంత్రి తుమ్మల కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి రాఖీపౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్ లో ఆయనకు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మకుమారీస్, ఈ సందర్భంగా



తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నా తెలంగాణ ఆడపడుచులకు, నా ప్రియమైన అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ నీ కోసం నేనున్నాను అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినం.అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకం. మీ అందరికి ఒక అన్నగా మీకు రక్షణ కల్పించే,మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని రాఖీ పండుగ సందర్భంగా మరో సారి ప్రకటిస్తున్నాను.ఆడబిడ్డల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇస్తూ అందరికి మరొక్కమారు రాఖీ పండుగ శుభాకాంక్షలు అన్నారు.

## వార్త రిపోర్టర్ సుమన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్

బయ్యారం,,ఆగస్టు 9, ప్రజాజ్యోతి
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని వార్త రిపోర్టర్ సంకపల్లి సుమన్ రెడ్డి వారి మాతృమూర్తి లక్ష్మమ్మ గత నెల 14వ తారీఖున అనారోగ్య కారణంతో మృత్యువాత పడిన విషయాన్ని తెలుసుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్



శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రతికున్న రోజుల్లో ఎవరికి ఎంత మంచి చేశామో అదే చివరకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి టిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ,సునిల్ నాయక్, ఇంద్రారెడ్డి,బాలకృష్ణ,గోపాల్ నాయక్, చిరంజీవి,కృష్ణ నాయక్,విజయ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

పోటీ చేయలేదని ఈసీ తెలిపింది. ముఖ్యమైన ఈ షరతును నెరవేర్చడంలో విఫలమైనందుకు రిజిస్టర్ అయిన 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు శనివారం పేర్కొంది. కాగా, గుర్తింపు లేని ఈ 334 రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవని ఈసీ తెలిపింది. అయితే జాబితా నుంచి తొలగించిన ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవని పేర్కొంది. మొత్తం 2,854 నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీల్లో 334 పార్టీల తొలగింపు తర్వాత 2,520 రాజకీయ పార్టీలు రిజిస్టర్ జాబితాలో ఉన్నట్లు ఈసీ వివరించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడించింది.

## పదవీకాలం ముగిసినందున జోక్యం చేసుకోలేం


మొదటిపేజీ తరువాయి..

పౌరసత్వంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రమేశ్ పోటీ చేసిన ఎన్నికల పదవీకాలం ఇప్పటికే ముగిసిపోయినందున, ఆ విషయాన్ని ఇప్పుడు పునరుద్ధరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఆది శ్రీనివాస్ తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపిస్తూ, రమేశ్ దేశాన్ని మోసం చేసినట్లు హైకోర్టు గుర్తించినప్పటికీ ఆయన ఇప్పటికీ పింఛనుతో సహా ఇతర శాసనసభ ప్రయోజనాలను పొందుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదు. చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరసత్వం కలిగి ఉండి, ఆ విషయాన్ని దాచిపెట్టి ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపిస్తూ ఆది శ్రీనివాస్ 2019లో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, నిబంధనలు పాటించలేదన్న కారణంతో 2019 నవంబరులో రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాలు చేస్తూ రమేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, 2024 నవంబర్ 6న కీలక తీర్పు వెలువరించింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని నిర్ధారిస్తూ, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయడానికి, ప్రజా పదవులు చేపట్టడానికి అనర్హుడిగా ప్రకటించింది. 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించినందుకు ఆయనకు రూ. 30 లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ. 25 లక్షలు ఆది శ్రీనివాస్‌కు, రూ. 5 లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశించగా, రమేశ్ ఆ మొత్తాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో చెల్లించారు. 2009 నుంచి 2018 వరకు జరిగిన నాలుగు ఎన్నికల్లోనూ రమేశ్ గెలుపొందగా, ఆది శ్రీనివాస్ రెండో స్థానంలో నిలిచారు. రమేశ్‌ను అనర్హుడిగా ప్రకటించినందున, ఆ పదవీకాలాలకు తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని శ్రీనివాస్ కోరారు. అయితే హైకోర్టు దీనిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆయన అభ్యర్థనను తిరస్కరించడంతో ఈ వివాదానికి తెరపడినట్లయింది. కాగా, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ రమేశ్‌కు టికెట్ నిరాకరించగా, వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస్ విజయం సాధించారు.

## సొంతూళ్లకు నగరవాసులు

### హైదరాబాద్-విజయవాడ ట్రాఫిక్ మాయం
### జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు
### కిలోమీటర్ల మేరా బారులు తీరిన వాహనాలు
### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

హైదరాబాద్,ఆగస్టు9(ప్రజాజ్యోతి): రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసి పోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హాయత్ నగర్,



అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్ వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరపాలి

**కవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి**

**కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి**

కరీంనగర్ బ్యూరో , ఆగస్టు 09(ప్రజాజ్యోతి):
'రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష...మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయ' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా...అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?"అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనిభారం కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తిన్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. నోటీసులిస్తే.. ఏం చేయాలో నాకు తెలుసు. అంతకంటే నోటీసులు ఎక్కువ నా దగ్గరున్నాయమన్నారు. ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర త్వం లేదన్నారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడిని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్ధం కావడం లేదన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చింది. దీనిపై కేబినెట్ లో చర్చ జరిగింది. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మళ్లీ అసెంబ్లీ పేరుతో కాలయాపన ఎందుకని ప్రశ్నించారు. అట్లాగే విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చింది. మరి దీనిపై కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాల సొమ్ములో వాటా ముట్టింది కాబట్టి దీనిపై నోరు విప్పడం లేదా? ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది అన్నారు. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించిందని ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం అని ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధం అని ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారన్నారు.. అయినప్పటికీ ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారని అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారని జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా అన్నారు. అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసిందని ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయి. ఫోన్ ట్యాప్ నిందితులిచ్చిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ లోనూ ఈ వివరాలు వెల్లడించారని అట్లాంటప్పుడు సీఎంకు నోటీసులిచ్చి విచారణకు రమ్మని ఆదేశించే సాహసం సిట్ చేయగలుగుతుందా అని ప్రశ్నించారు. పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రధాన నిందితులు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని నాటి డీజీపీ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు చెప్పారని అయినా ఇంతవరకు వాళ్లకు నోటీసులిచ్చి పిలిచే సాహసం కూడా సిట్ చేయలేకపోతోందన్నారు. కేంద్ర హోంశాఖ నిబంధనల ప్రకారం... ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి సేకరించిన సమాచారం, డేటాను ప్రతి ఏటా జనవరిలో, జూన్ లో మాత్రమే ధ్వంసం చేయాలి. కానీ కేసీఆర్ ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపర్చుకుందని తమ స్వార్ధ ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకుందన్నారు. ఎప్పుడైతే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోతుందని సర్వేలు తెలిపాయో... ఓడిపోయినట్లు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయో...



అప్పుడు మాత్రమే అంటే నవంబర్, డిసెంబర్ నెలల్లో మాత్రమే తమ వద్దనున్న డేటాను పూర్తిగా ధ్వంసం చేసిందని ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేక వివరాలు సేకరించి వ్యాపారులను, రాజకీయ నాయకులకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, సినీ తారలను బెదిరించి వందల కోట్ల రూపాయలను వసూలు చేసినట్లు విచారణ సందర్భంగా బయటపడుతున్నామన్నారు. ఆ డబ్బులు ఎక్కడికి పోయాయి? అనే విషయాలను తేల్చడం సిట్ అధికారుల స్థాయికి మించిన పని. వీటిని దృష్టిలో ఉంచుకునే సీబీఐ, ఈడీ విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. ఇదే అంశంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు మాత్రమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిఘా వ్యవస్థలపై బండి సంజయ్ కు అవగాహనే లేదు. ఆయన కేంద్ర మంత్రి ఎట్లా అయ్యాడంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అవును.. నీలెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు. సిగ్గుండాలే. భార్యాభార్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? కానీ మీ ప్రభుత్వంలోని ఎస్ఐబీ ఏం చేసింది? రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల, సినిమా యాక్టర్ల ఫోన్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ తో డబ్బులు చేసుకున్నరనెమరు. ఎస్ఐబి విషయంలో మీ తెలివి ఇది. అందుకే కదా మీరు బెంగాల్, కర్నాటక రాష్ట్రాల్లో డబ్బులు పంచింది. బెంగాల్ లో మమతా బెనర్జీ వద్దకు పోయి మీ అయ్య డబ్బులు పంచేందుకు సిద్దమైతే.. మమతా బెనర్జీ మీ అయ్యను గుర్తు పట్టకపోతే ఇబ్బంది పడ్డది నిజం కాదా అన్నారు. నేను వ్యక్తిగత విషయాలకు పోవద్దని ఆలోచిస్తున్నా... లేకుంటే నీ బండారమంతా బయటపెడతా. నాపైన, మా కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పెట్టిన మీరా మాట్లాడేదన్నారు. కేంద్రం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ఎందుకు విచారణ జరపడం లేదంటూ మీడియా అడిగిన ప్రశ్నకు మాట్లాడుతూ కేంద్ర సంస్థలు నేరుగా ఈ అంశంపై విచారణ జరిపే అవకాశం లేదని అందుకే కదా సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తోందని. ఇదే విషయంపై హైకోర్టులో బీజేపీ కేసు వేసినం దాని కోసమే పోరాడుతున్నం కదా? పైగా ఎస్ఐబీ తరపున ప్రభాకర్ రావు మావోయిస్టుల పేరుతో నాతోసహా అనేక మంది నెంబర్లను టెలికమ్యూనికేషన్ కు పంపి ట్యాపింగ్ చేయించారు. కేంద్ర, రాష్ట్రాలు నమ్మకంతో నడుస్తాయి. ఆ నమ్మకంతోనే రాష్ట్రం నుండి పంపిన ఫోన్ నెంబర్ల ట్యాపింగ్ కు టెలికమ్యూనికేషన్ అనుమతి ఇచ్చిందని. కేంద్రం అనేక నిధులు రాష్ట్రానికి ఇస్తుందని. అవి సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత రాష్ట్రంపైనే ఉందని అవినీతి జరిగితే రాష్ట్రమే విచారణ జరిపించాల్సి ఉంటుందే తప్ప కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే వీల్లేదన్నారు. సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉందిబికానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నామన్నారు. పైగా జడ్జీలను, ముఖ్యమంత్రిని, కేంద్ర శాఖల అధికారులను పిలిచి విచారణ జరిపే అధికారం, ఆ స్థాయి సిట్ కు ఉందా? లేదు కదా? పైగా విచారణను జాప్యం కాకుండా త్వరితగతిన చేయాలి. అది సిట్ తో కాదు. అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నామన్మరు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నా. అన్నారు అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం...కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

మొదటిపేజీ తరువాయి..

దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది(గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు. రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలుపెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయకులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అన్నారు. సాంబా జిల్లాలో సిందూర్ మహా రక్తదాన్ అనే కార్యక్రమాన్ని జాదవ్ ప్రారంభించారు. అనంతరం మీడయాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ప్రజాస్వామ్య పాలనలో ఉందని, ఎన్నికల సంఘం దానికి ముఖ్యమైన స్తంభం. ఎవరైనా తమకు న్యాయం జరగడం లేదని భావిస్తే, వారు సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. ఎన్నికలు సంఘం అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్‌లో ప్రయాణం చేశానని చెబుతున్నారు. ఆయన స్వయంగా తనను తానే ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినప్పుడు ఈసీ ప్రశంసించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆరోపణలు మొదలుపెట్టారు' అని జాధవ్ విమర్శించారు.

## గాజాను ఆక్రమించుకోం..

### హమాస్ నుంచి విముక్తి కల్పిస్తాం
### ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టత

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ప్రజాజ్యోతి): గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకునే ప్రతిపాదనకు ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై స్వదేశీ నేతలతో పాటు వివిధ దేశాల నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తమ ప్రణాళిక గురించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎక్స్ వేదికగా నెతన్యాహు స్పందిస్తూ... "మేము గాజాను ఆక్రమించుకోవడం లేదు. హమాస్ నుంచి గాజాకు విముక్తి కల్పిస్తాం. గాజాలో సైనిక కార్యకలాపాలు జరగకుండా చేస్తాం. శాంతియుత పరిపాలన ఏర్పాటుకు మేము కట్టుబడి ఉన్నాం. పాలస్తీనా అథారిటీ కానీ, హమాస్ కానీ, ఏ ఇతర టెర్రరిస్ట్ సంస్థ కానీ ఆ ప్రాంతంలో ఉండదు. ఈ చర్య గాజాలో హమాస్ చెరలో బందీలుగా ఉన్న మా వారిని విడిపించుకోవడానికి ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో గాజా నుంచి ఇజ్రాయెల్ కు ఎలాంటి ముప్పు లేకుండా చేస్తుంది" అని పేర్కొన్నారు.

## నేడు తెలంగాణకు అమిత్ షా

మొదటిపేజీ తరువాయి..

అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపూరి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!



మొదటిపేజీ తరువాయి..

పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967